వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 04, జూన్ 2024 16 పేజీలు




# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు చెందాలి

### రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు



**కాటారంక్రాళేశ్వరం, ప్రభాతవార్త**

అర్హులైన వారికి చెందాల్సిన సంక్షేమ పథకాలు వారికే చెందాలని ఆ ప్రయత్నంలో మనందరం భాగ స్వాములు కావాలని రాష్ట్ర ఐటి పరి శ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలపారు. బుధవారం మహాదేవపూర్ ఎంపీడీవో

16 పేజీలో



# ఇసుక క్వారీ ఓనర్లకు హెచ్చరికలు జారీ చేసిన ఎస్పీ

9లో

- నిబంధనలకు విరుద్ధంగా ఇసుక క్వారీల నిర్వహణ చేపట్టవద్దని హెచ్చరిక
- అనధికారికంగా లారీలు రోడ్డుపై పార్కింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- ఇసుక క్వారీల నిర్వహకులు మావోయిస్టులకు సహకరించవద్దు

**ములుగు క్రైం, ప్రభాతవార్త:**

నిత్యం వంద లాది ఇసుక






# వన మహోత్సవానికి సర్వం సిద్ధం

### జిల్లాలో 13.40లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

### మంత్రి ఇలాకాలో వన మహోత్సవ వేడుకకు అధికారులు సన్నద్ధం

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం హారితహారం పేరు మార్చుతో కీలక నిర్ణయం తీసుకుంది. మొక్కలు పెంచే ఈ కార్య క్రమాన్ని ఇక నుంచి వన మహోత్సవం పేరుతో నిర్వహించాలని నిర్ణ యించింది. టీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఈ కార్యక్రమాన్ని తెలం గాణకు హరితహారం పేరుతో నిర్వ హించే వారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పేరు మార్చారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్పుడు వన మహోత్సవం పేరుతోనే పచ్చ దనం పెంచే కార్య క్రమాన్ని నిర్వ హించారు. 1950లో ఈ కార్యక్రమం ప్రారంభం కాగా .. 75 సంవ త్సరాలు పూర్తి చేసుకుంటున్న నేప థ్యంలో తాజా కార్య క్రమానికి వజ్రోత్సవ వన మహో త్సవంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త పేరు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన హారిత హారంలో భాగంగా ఖాళీ ప్రభుత్వ స్థలాల్లో



2లో..


















# అమాత్య యోగం ఎవరికో..?

**త్వరలో రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ**
**ఎమ్మెల్యేలలో చిగురిస్తున్న ఆశలు**
**ఉమ్మడి జిల్లా నుంచి మంత్రి పదవి ఆశిస్తున్న ఇద్దరు నేతలు**
**వలస నేతలకు పదవులు నో..!**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

లోక్‌సభ ఎన్నికలు ముగియడం అధికార కాంగ్రెస్ పార్టీ పదవుల పందేరంపై దృష్టి సారించింది. ఈనెల మొదటి వారంలోనే పలు మంత్రి పదవులు భర్తీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎవరెవరికి అమాత్యయోగం దక్కనుందనే చర్చ సాగుతోంది. ఉమ్మడి జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మంత్రి పదవి కోసం తీవ్రంగా ప్రయత్ని స్తున్నారని పార్టీ ఉన్నతస్థాయి వర్గాల ద్వారా తెలిసింది. వీరు కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలోనే తమకు మంత్రి పదవిపై అధిష్ఠానం హామీ ఇచ్చారని వారు సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు గుసగుసలు వినవడు తున్నాయి.

**ఇప్పటికే ఇద్దరికీ...**

ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఇప్పటికే ఇద్దరు మహిళా నేతలు సీతక్క, కొండా సురేఖ మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సామాజిక సమీకరణాల నేపథ్యంలో పార్టీలో కొత్తగా చేరిన కడియం శ్రీహరికి, రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మంత్రి పదవి కేటాయిస్తే ఎదురయే పరిణామాలను ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నేతల ద్వారా అధిష్ఠానం ఆరా తీసినట్లు తెలిసింది. ఇప్పటికే కుమార్తె కావ్యకు ఎంపీ టికెట్ ఇవ్వడం.. అతడికి మంత్రి పదవి ఇస్తే ఎలా ఉంటుందని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీ కష్ట కాలంలో పదేళ్ల పాటు అండగా నిలిచిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి మంత్రి పదవి దక్కవచ్చునని ప్రచారం జరుగుతుంది.

**కష్టపడ్డ వారికే..**

కాంగ్రెస్ పార్టీలో దీర్ఘకాలం నుంచి కొనసాగుతున్న నేతలకు పదవుల్లో పెద్ద పీట వేయాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో మంత్రి పదవులు ఆశిస్తున్న వలస నేతలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డికి భంగపాటు తప్పదని పలువురు సీనియర్ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు గులాబీ ధాటిని తట్టుకొని నిలబడ్డది ఎవరు..? కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టకుండా తొలినుంచి పార్టీలో కొనసాగుతున్న సీనియర్లు ఎవరు..? అనే సమాచారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం సేకరించే పనిలో పడిందని తెలుస్తోంది. ఇలాంటి నేతలను గుర్తించి వారికి అవకాశం ఇవ్వడం ద్వారా పార్టీ కేడర్‌తో పాటు కార్యకర్తలకు పార్టీ వ్యూహంతో పాటు భవిష్యత్తులో వ్యవహరించే ధోరణిపై సంకేతాలు ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు పార్టీ అంతర్గత వేగులతో సమాచారం సేకరిస్తున్నారు.

**సీతక్కకు హోం శాఖ ..!**

మంత్రి వర్గ విస్తరణ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలు కూడా మారుతాయని గుసగుసలు వినబడుతున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులకు కీలక శాఖలు అప్పగిస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం గ్రామీణాభివృద్ధిశాఖ, మహిళ,శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న ఎమ్మెల్యే సీతక్కకు హోం శాఖ మంత్రిగా కేటాయిస్తారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మొదటి నుంచి అత్యంత సన్నిహితంగా ఉండే సీతక్క కీలక శాఖ అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. అలాగే దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ శాఖలో కూడా మార్పు జరుగుతుందని, ఆమె కీలక శాఖ కేటాయించనున్నట్లు సమాచారం. అలాగే మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి నియామకం అయిన వెంటనే గత పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడిన నాయకులతో పాటు ఇటీవల అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో టికెట్ ఆశించి వివిధ కారణాలతో అవకాశం రాని వారికి నామినేటెడ్ పదవులు కేటాయిస్తారని తెలుస్తోంది. మొత్తానికి మంత్రి పదవుల కేటాయింపు అనంతరమే కార్పొరేషన్ పదవులు విషయంలో స్పష్టత కానుందని సమాచారం.

# వన మహోత్సవానికి సర్వం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి**

రహదారులకు ఇరువైపులా పలు ప్రాంతాల్లో వానాకాలం ఆరంభంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. వాటి సంరక్షణకు ప్రభుత్వమే






బాధ్యత వహించింది. దీంతో ఆదిలో నాటిన మొక్కలు కొన్ని ఇప్పుడు మహావృక్షాలుగా ఎదిగాయి. గత ప్రభుత్వం 9 విడతలుగా ఈ కార్యక్రమం చేపట్టగా ... ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం హరితహారాన్ని వన మహోత్సవంగా పేరు మార్పులు చేసి విడతగా అమలు చేయనుంది. ఈ కార్యక్రమానికి కొంత మార్పులు తీసుకొచ్చేందుకు కార్యాచరణ రూపొందించారు. ఎక్కడ ఎన్ని, ఏ రకం మొక్కలు నాటాలి, పూలు, పండ్లు తదితరమొక్కలను ప్రాధాన్యం ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా, రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ, స్టీరింగ్ కమిటీలను కొత్తగా నియమిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా సమన్వయ కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహ రించనున్నారు. ఈ కమిటీలో 10 మంది సభ్యులు ఉంటారు. అలాగే రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీలో అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా వ్యవహరించనుండగా 8 మంది ఉన్నతాధికారులు సభ్యులుగా ఉండ నున్నారు. జూలై మొదటి వారంలో ములుగు జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనుంది. ఈ వజ్రోత్సవ వన మహోత్సవ కార్యక్రమంలో ములుగు శాసనసభ్యురాలు, రాష్ట్ర పంచాయతీ రాజ్‌రాజ్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పాలుపంచుకోనున్నారని సమాచారం. జిల్లా అధికారులు ఈ కార్య క్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కబడిగా ఏదో ఒక మొక్కలు నాటకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల అవస రాలను అనుగుణంగా మొక్కలను నాటి వాటిని నిబద్ధతో సంరక్షించి వాటి ప్రయోజనాలను సమాజానికి అందేలా చేస్తు న్నారు. ఎక్కడ ఎలాంటి మొక్కలు నాటాలి అనే అంశంపై కూడా ఒక స్పష్టతతో ఉన్నారు.

**పొలంగట్ల మీద : టేకు, వెదురు, గచ్చకాయ, గోరింట, సుబాబుల్, పండ్ల మొక్కలు**

**ఇంటి పరిసరాల్లో : కరివేపాకు, మునగ, బొప్పాయి, జామ, ఉసిరి, దానిమ్మ, కానుగ, వేప, బాధం**

**పాఠశాలలు, కార్యాలయాలు : కానుగ వేప, బాదం, రావి, జువ్వి, మర్రి, నేరేడు, ఉసిరి**

**రహదారుల పక్కన : ఎర్రతురాయి, పచ్చతురాయి, బాహీనియా, కానుగ, నేరేడు, దిరిశిన,సిస్సు**

**చెరువుగట్లు : ఈత, తాటి, ఖర్జూర, కొబ్బరి, తెల్లమద్ది, నల్లతుమ్మ వంటి మొక్కలు నాటి వాటి పరిరక్షణకు బాధ్యత వహించే దిశగా అడుగులు వేస్తున్నారు.**

-వన మహోత్సవానికి 13.40 లక్షల మొక్కలు సిద్ధం

గత ప్రభుత్వ పాలనలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలతో పాటు, మున్సిపాలిటీల్లో నర్సరీలను ఏర్పాటు చేసి అందులో వివిధ రకాల పూలు, పండ్లు, తదితర మొక్కలను పెంచడానికి ఏర్పాట్లు చేసింది. ఈ వానాకాలంలో మొక్కలు నాటడానికి మూడు, నాలుగు నెలల నుంచే పెంపకం పనులు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా నర్సరీల్లో సుమారు 13.40 లక్షల మొక్కలను సిద్ధంగా ఉంచారు. ఈసారి వర్షాలు విస్తారంగా కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచన మేరకు ముందస్తుగానే మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించారు.

**-ములుగు జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలకు మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలు**

**అటవీ శాఖ లక్ష్యం - 5లక్షల 50 వేలు,**
**డిఆర్‌డిఓ లక్ష్యం - 4 లక్షల 90 వేలు,**
**పోలీస్ శాఖ లక్ష్యం - 1 లక్ష,**
**వ్యవసాయ శాఖ లక్ష్యం - 1 లక్ష,**
**ఉద్యానవన శాఖ లక్ష్యం - 50వేలు,**
**ఐటిడీఏ లక్ష్యం - 50 వేలు.**





# శిథిల భవనాలు ! భయం గుప్పెట్లో నగర ప్రజలు

**అద్దె తప్ప ప్రాణాలకు విలువీయని యాజమానులు**
**యాజమానులకు స్థానిక రాజకీయ నాయకులు వంత**
**బల్దియా సిబ్బందికి సహకరించిన స్థానిక నాయకులు**
**నోటీసులకే బల్దియా పరిమితం**
**శిథిల భవనాలకు అధికారుల పర్యవేక్షణ కరువు**

*పోచమ్మ మైదాన్, జూలై 03, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహనగర పరిధిలోని హన్మకొండ, ఖాజీపేట ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరిన పాత భవనాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. వర్షాకాలం రాగానే నగరంలోని శిథిల భవనాలు, ముంపు ప్రాంతాల్లో నివారణ చర్యలు, పారిశుద్ధ్యం, శానిటరీ వంటి అంశాలపై బల్దియాలో ఉన్నతాధికారులు అధికారులు, సిబ్బందితో సమీక్షా, సమా వేశాలు నిర్వ హిస్తుంటారు. కాగా ఈ సమావేశాల్లో ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించడంలో సిబ్బందికి అనేక సమస్యలు ఎదురవుతుంటాయి. స్థానికంగా ఎదురయ్యే సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో వాటిని పర్యవేక్షించడం లేదా వారికి సూచనలు, సలహాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పకడ్బందీగా కార్యాచరణను చేపట్టడంలో అధికారులు, సిబ్బంది ప్రతి ఏటా విఫలవుతున్నారని నగర ప్రజల వాదన. నగరంలోని 66 డివిజన్‌లో గుర్తించిన శిథిలావస్థకు చేరిన వాణిజ్య భవనాలు, నివాస గృహాలు దాదాపు వేలల్లో ఉన్నాయని, ఇందులో 355పైనే గుర్తించినా ఇప్పటి వరకు కూల్చివేసినవి కేవలం 28 మాత్రమే. ఖాళీ చేయించినవి దాదాపు 109. వీటితో పాటు వరంగల్ నగరంలోని వేలాది మందితో రోజు అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలైన మండి బజార్, జెపిఎన్ రోడ్డు, స్టేషన్ రోడ్డు వరకు ఇరువైపులా మెయిన్ రోడ్డుపై అనేక పాత భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇవి దాదాపు 80 ఏండ్ల నుంచి 100 ఏండ్లు దాటిన పాత భవనాలే ఉన్నాయి. గత సంవత్సరం వార్త దినపత్రిక కథనంలో వీటిని కదిలిస్తే యాజమానులు బల్దియా నోటీసులు జారీ చేయగానే కొన్ని చోట్ల కొందరు స్థానిక రాజకీయ నాయ కులు, కొంతమంది అధికారులతో కుమ్మక్కయి పాత భవనాల యాజ మానుల దగ్గర లక్షలు దండుకుని ప్రజల ప్రాణాలకు విలువ లేనట్టుగా పాత భవనాలకు కొత్త రంగులు వేయించారు.ఖాజీపేట, బాపూజీ నగర్, సోమిడి, దర్గా, ఖాజీపేట రైల్వే క్వార్టర్లు,హన్మకొండ ప్రాంతంలోని మచిలీ బజార్, పాత రాయపుర, కుమార్‌పల్లి, న్యూశాయంపేట విలీన గ్రామాలలైన భీమా రం, హసన్‌పర్తి, దేవన్నపేట, కోమటిపల్లి, మడికొండ, తరాలపల్లి, టేకులగూడెం, రాంపూర్ గ్రామాల్లోని పాత భవనాలకు నోటీసులు ఇటీవల జారీ చేశారు.

**నిబంధనలు ఇలా...**

ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని శిథిలావస్థకు చేరిన పాత భవనాలు, వ్యాపార సముదాయాలు, నివాస గృహాలు తొలగించే అధికారం గ్రేటర్ వరంగల్ కమిషనర్‌కు ఉంది. అలాగే 80 నుంచి 100 ఏండ్లు దాటిన పాత భవనాలను గుర్తించి సంబంధిత యాజమానికి నోటీసులు జారీ చేయాలి. అంతేకాకుండా పాత భవనాలు అత్యంత ప్రమాదకరంగా ఉంటే వెంటనే ఖాళీ చేయించాలి. ముఖ్యంగా జన సంచారం, రద్దీ కూడళ్లు, రహదారుల్లో సత్వరమే చర్యలు చేపట్టాలి. శిథిలావస్థకు చేరిన పాత భవనాల పటిష్ఠతను గ్రేటర్ వరంగల్ ఇంజనీర్లు కచ్చితంగా పరిశీలించి నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం జారీ చేయాల్సి ఉంటుంది. దాదాపు 60 ఏండ్లు దాటిన భవనాలు, నివాస గృహాలను పరిశీలించి నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రంలో పాటు నోటీసులు జారీ చేయాలి.

**వరంగల్ నగరంలో ఎక్కడున్నాయంటే...**

వరంగల్ నడిబొడ్డున పాత బీటుబజారు, బట్టల బజారు, వరంగల్ చౌరస్తా, స్టేషన్ రోడ్డు, మేదరివాడ, దేశాయిపేట, రామన్నపేట, కిలా వరంగల్ కోట, ఉర్సు, రంగసాయిపేట, కరీమాబాద్, కాముని‌పెంట, శాంతినగర్, మట్టెవాడ, ఎల్లంబజారు, కాశిబుగ్గ, లేబర్ కాలనీ, చింతల్, గోవిందరాజుల గుట్ట, గొర్రెకుంట, పైడిపల్లి, ఆరేపల్లి, కొత్తపేట, ధర్మారం, పోతరాజుపల్లి, స్తంభంపల్లి, వసంతపూర్, మామునూరు, తిమ్మాపూర్, బొల్లికుంట విలీన గ్రామాల్లో వాణిజ్య భవనాలతో పాటు నివాస గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.

**యాజమానుల నిర్లక్ష్యం...**

వాణిజ్య భవనాలకు కొన్నిచోట్ల కొంతమంది యాజమానులు నిబంధనలను తుంగలో తొక్కి ఏటా అద్దెను వేలల్లో పెంచి లక్షల్లో రాబట్టుకుని తమ ధన దాహాన్ని తీర్చుకుంటున్నారు. భవన యాజమానులు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి భవనాల అద్దె డబ్బే లక్ష్యంగా నియమ నిబంధనలకు విరుద్ధంగా లక్షలు దండుకుంటున్నారు. దీనికి తోడు అద్దెకు ఉంటున్న వ్యాపారస్తులు కూడా వారిపై ఒత్తిడి తేవడం బల్దియా నోటీసులు జారీ చేయగానే కొన్నిచోట్ల కొంతమంది స్థానిక రాజకీయ నాయకులతో కలిసి సిబ్బందితో మాటామంతి జరపడం వారు నియమాలు లేవు, నీళ్ల లేవు అన్నట్టుగా పాత భవనాల యాజమానులకు కొత్త రంగుల సలహాలు ఇవ్వడంతో మళ్లీ ఏటా కథ మొదటికే వస్తుందని సిబ్బంది వాపోతున్నారు. స్థానికంగా సమస్యలు తలెత్తినపుడు అధికారులు స్పందించకపోవడం, యాజమానులకు సరైన అవగాహన కల్పించకపోవడం వలన చేసేది ఏమీలేక సిబ్బంది నోటీసులతో చేతులు దులుపుకుంటున్నారు.

# అందరి సహకారంతోనే పదవీకాలం విజయవంతం

**అందరి సహకారంతోనే పదవీకాలం విజయవంతం**

**పాలకవర్గానికి వీడ్కోలు పలికిన అధికారులు, ఉద్యోగులు**

*గూడూరు, జూలై 3, ప్రభాతవార్త*





అన్ని వర్గాల సహకారంతోనే ఐదేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా ముగించుకోవడం జరుగుతున్నదని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిపి బానోతు సుజాత అన్నారు. మండల పరిషత్ పాలకవర్గ పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా మండల పరిషత్ అధికారులు, వివిధ విభాగాల ఉద్యోగుల ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, ఎంపిటిసి సభ్యులను అధికారులు, ఉద్యోగులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేసారు. ఈ సందర్భంగా కాసిం, సుజాతలు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో రెండేళ్ల కోవిడ్ కష్టకాలంతోనే గడిచిపోయిందని, మిగతా కాలం మండల ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి ఉన్నంతలో తమ వంతు కృషి చేసామన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో తమకు సహకరించిన మండలంలోని అన్ని శాఖల అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పదవీకాలం పూర్తి చేసుకుంటున్న ఎంపిపి, ఎంపిటిసి సభ్యులను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఇజిఎస్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు, ఇతర సిబ్బంది వేరువేరుగా సన్మానించారు. మండలానికి చెందిన జర్నలిస్టులు కూడా పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. వీడ్కోలు కార్యక్రమానికి ఎంపిటిసి సభ్యులు కత్తి స్వామి, నూకల రాధిక, వేం వాసుదేవరెడ్డి, బోడ కిషన్, రేగ ప్రవల్లిక, గుగ్గం కవిత, దేశిడి రమ, నూనావత్ స్వాతి హాజరు కాగా ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వేత, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ చంద్రమోహన్, ఎపిఓ బన్సిలాల్, వ్యవసాయాధికారి రాకేష్, వైద్యాధికారులు యమున, రాంబాబు, పంచాయతి కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రత్యేకాధికారుల నియామకం

**గూడూరుకు డిటిడిఓ ఎర్రయ్య**

*గూడూరు, జూలై 3, ప్రభాతవార్త*

మండల ప్రజాపరిషత్ పాలకవర్గాల పదవీకాలం బుధవారం నాటితో ముగిసిపోయిన నేపథ్యంలో జిల్లాలోని మండల పరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేసారు. జిల్లాలోని 16 పూర్వ మండలాలకు గాను గార్ల, బయ్యారం మండలాలు మినహా మిగతా మండలాల మండల పరిషత్‌లకు ప్రత్యేకాధికారులను నియమించారు. గూడూరు మండల పరిషత్ ప్రత్యేకాధికారిగా జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎర్రయ్యను నియమించగా చిన్నగూడూరుకు డిడబ్ల్యుఓ వరలక్ష్మి, దంతాలపల్లికి జిల్లా మత్స్యశాఖాధికారిణి నాగమణి, డోర్నకల్‌కు సర్వే అండ్ ల్యాండ్ రెవెన్యూ ఎడి నర్సింహమూర్తి, గంగారంకు ఎస్సీకార్పోరేషన్ ఇడి ఆర్ బాలరాజు, మరిపెడకు పశుసంవర్ధకశాఖ ఎడి ఎం కృష్ణమూర్తి, కొత్తగూడకు జిడబ్ల్యు డిడి వి సురేష్, కురవికి జిల్లా బిసిడిఓ ఎం నర్సింహస్వామి, మహబూబాబాద్‌కు ఆర్డీఓ అలివేలు, కేసముద్రంకు డివిఎహెచ్ఓ టి సుధాకర్, నర్సింహులపేటకు ఎడిఎ ఎం లక్ష్మీనారాయణ, నెల్లికుదురుకు డిహెచ్ఎస్ఓ జె మరియమ్మ, పెద్ద వంగరకు డిసిఓ ఎన్ వెంకటేశ్వర్లు, తొర్రూరుకు అక్కడి ఆర్డీఓ జి నర్సింహారావులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. వీరు వెంటనే ఆయా మండల పరిషత్‌లలో చార్జీ తీసుకోవాలని కలెక్టర్ ఉత్తర్వులలో ఆదేశించారు.

# విఓఏలకు కనీస వేతనాలు అమలు చేయాలి

**ప్రభుత్వ సలహాదారుకు, ఎమ్మెల్యేకు వినతిపత్రాలు**

*కేసముద్రం, జూలై 3, ప్రభాతవార్త*



ఐకెపిలో గత అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న విఓఎలకు ప్రభుత్వ కనీస వేతనాలను అమలు చేయాలని విఓఎల సంఘం కేసముద్రం మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు నెహ్రూనాయక్, రాధ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా విఓఎ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ మహిళా పొదుపు సంఘాల బలోపేతం కొరకు గ్రామస్థాయిలో విఓఎలు కీలకపాత్ర పోషిస్తున్నారని, వేతనాల చెల్లింపుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని గతంలో కోరడం జరిగిందన్నారు. కనీస వేతనాలను అమలు చేయడంతో పాటు డ్రెస్ కోడ్ ఇవ్వాలని, బీమా సౌకర్య కల్పించాలని, సెర్ప్ నుండి గుర్తింపుకార్డులు జారీ చేయాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని, ఆన్‌లైన్ పనులు చేయడానికి ట్యాబ్‌లు అందజేయాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబ సభ్యుల్లో ఒకరికి విఓఎగా అవకాశం కల్పించాలని వినతిపత్రంలో డిమాండ్ చేసినట్లు తెలిపారు. వీరి వెంట సంఘ ప్రతినిధులు అనసూయ, సాంబయ్య, సునిత, సంధ్య, రమేష్, బాషామియా, సుశీల పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

*కేసముద్రం రూరల్, జూలై 3, ప్రభాతవార్త*

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండలంలోని నారాయణపురం శివారు మాత్రుతండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. బుధవారం గ్రామానికి వచ్చే ప్రైవేట్ స్కూల్ బస్సును గ్రామస్థులతో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని మెరుగైన విద్య లభిస్తుందన్నారు. తండాకు చెందిన పలువురు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని వారు కోరారు. వారి వెంట తండావాసులు ఉన్నారు.






## గుడుంబా తయారీదారులపై కేసులు నమోదు

*గూడూరు, జూలై 3, ప్రభాతవార్త*



గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం గిర్నితండా, అమీనాపురం, ఎన్టీఆర్‌నగర్ ప్రాంతాల్లో బుధవారం గుడుంబా దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్టేట్ టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా ఈ గుడుంబా దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 1100 లీటర్ల చెక్కర పానకం ధ్వంసం చేసి 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుడుంబా దాడులకు సంబంధించి నాలుగు కేసులు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో తమతో పాటు ఎస్‌టిఎఫ్ ఎస్ఐ సాయికిరణ్, గూడూరు ఎస్ఐ రాజేశ్వరి పాల్గొన్నట్లు సిఐ తెలిపారు.

## నేడు పిఎసిఎస్‌లో ప్రత్యేక మహాజనసభ

*గూడూరు, జూలై 3, ప్రభాతవార్త*

రైతు బంధు, రైతు భరోసా పథకాలపై రైతుల సలహాలు, సూచనలు సేకరించేందుకు ఈనెల 4న గూడూరు పిఎసిఎస్ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక మహాజనసభ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చల్ల లింగారెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పథకాల గురించి కార్యాలయ ప్రాంగణంలో ఆరోజు ఉదయం 10 గంటలకు మహాజన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయశాఖ, సహకారశాఖ జిల్లా అధికారులు ఈ సభకు హాజరై రైతుల నుండి సలహాలు, సూచనలు సేకరిస్తారని తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక మహాజన సభను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు

*గంగారం, జూలై 3, ప్రభాతవార్త*

పదవీకాలం ముగిసిన గంగారం మండల పరిషత్ పాలకవర్గ సభ్యులకు ఈనెల 4న స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపిపి, వైస్‌ఎంపిపి, ఎంపిటిసి సభ్యులను ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలకడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

*కేసముద్రం, జూలై 3, ప్రభాతవార్త*

ఇటీవల మృతి చెందిన మండలంలోని కిష్టాపురం ప్రాంతానికి చెందిన కొంగర సునీల్ కుటుంబ సభ్యులను అతని స్నేహితుల బృందం పరామర్శించింది. ఎస్ఎస్‌సి 2007-08 బ్యాచ్ మిత్రులు బుధవారం సునీల్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి రూ. 20వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో జలంపల్లి సుధాకర్, గుగులోతు శివ, బచ్చల భాస్కర్, తండా మహేష్, పానుగంటి విష్ణువర్ధన్, నిగ శ్రీకాంత్, కొమ్ము భాస్కర్, కళాధర్, అనిల్, ఏకాంబరం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## -రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు

<u>మల్హర్‌రావు, జూలై 3, ప్రభాతవార్త</u>

రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. బుధవారం మల్హర్ మండలంలో రహదారులు మరియు భవనముల శాఖ ఆధ్వర్యంలో రుద్రారం నుండి కొయ్యూర కి.మీ. 0/0 నుండి 13/0 వరకు 20 కోట్ల వ్యయంతో



నిర్మించనున్న రోడ్డు వెడల్పు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రమాదాలు నివారణకు ట్రాఫిక్ ఆంక్షలు పాటించే విధంగా డివైడర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి అవినాష్, జడ్పి సీఈవో విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

# రోడ్ సేఫ్టీ సైబర్ క్రైమ్‌లపై అవగాహన

<u>కాళేశ్వరం, జూలై 3, ప్రభాతవార్త</u>



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో బుధవారం రోజున పుస్కుపల్లిలో లారీ డ్రైవర్లకు ప్రజలకు రోడ్డు సేఫ్టీ గురించి అవగాహనా కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన పలు కొత్త చట్టాల గురించి వివరిస్తూ ప్రజలు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మెలగాలని అన్నారు. వారి వెంట సివిల్ పోలీసులు ఉన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు పంచాయతీ కార్మిక ఉద్యోగుల వినతి

## - 51జీఓను రద్దుచేసి అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి హోదా కల్పించాలి

<u>కాటారం, జూలై 3, ప్రభాతవార్త</u>



గ్రామపంచాయతిలలో 51 జి.ఓ రద్దు చేసి కారోబార్ మరియు బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి హోదా కల్పించి ప్రభుత్వ గ్రాంటు ద్వారా వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకు బుధవారం పంచాయతీ కార్మికుల ఉద్యోగస్థుల వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామపంచాయతిలో పనిచేస్తున్న సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి 60 జి.ఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరారు. గ్రామపంచాయతి కార్యాలయాల్లో చాలా సంవత్సరాల నుండి పనిచేస్తున్న కారోబార్, బిల్ కలెక్టర్‌లు మరియు పారిశుద్ధ సిబ్బంది గత ప్రభుత్వం తీసుకువచ్చిన 51 జి.ఓ కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని తెలిపారు. కావున 51 జి.ఓ రద్దు చేసి కారోబార్, బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ కార్యదర్శిగా హోదా కల్పించి ప్రభుత్వ గ్రాంటు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. గ్రామపంచాయతిలో పనిచేసే సిబ్బందిని కేటగిరిలుగా విభజించి 60 జి.ఓ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. వినతిపత్రంలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు దోమల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రాళ్లపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల శశి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు తొలుకునూరి అశోక్, స్థానిక పంచాయతీ కార్మికులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి భోనాల పండుగ

## -మొక్కులు సమర్పించుకున్న భక్తులు

<u>నల్లబెల్లి, జులై 3, ప్రభాతవార్త</u>



బుదవారం నల్లబెల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి బోనాల పండుగ బుదవారం ఘనంగా జరిగింది. ముందుగా ముదిరాజ్ కుటుంబాలు గ్రామంలోని గ్రామదేవతలతో పాటు ఆంజనేయస్వామికి, రాజరాజేశ్వరస్వామి, సీతారామచంద్రస్వామికి, పోచమ్మతల్లికి జలబిందెలతో అభిషేకం చేయడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో పెద్దమ్మతల్లి బోనాలతో శోభయాత్ర నిర్వహించారు. స్థానిక పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వన భోజనాలు ఏర్పాటు చేసుకొని బందు మిత్రుల సమేతంగా సామూహిక భోజనాలను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ముందుగా ముదిరాజ్ కుల పెద్దలు కుల జెండాను ఆవిష్కరించి పండుగ వాతావరణాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బోనాలతో వస్తున్న మహిళల నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు పాండవుల రాంబాబు, దామ సాంబయ్య, జక్కుల కుమారస్వామి, పిట్టల ప్రవీణ్, గోనెల నరహరి, జక్కుల రాజనర్సు, బొట్టు పెద్దమనిషి రావుల రవి, పాండవుల శంకరలింగం, పండుగ మహేందర్, బాబు, శ్రీశైలం, కుమారస్వామి, చంద్రమోహన్, శ్రీకాంత్‌తో పాటు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలి

## -రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు

<u>కాటారం/కాళేశ్వరం, జూలై 3, ప్రభాతవార్త</u>



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మహాదేవపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మొక్కలు నాటి వనమహోత్సవ కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఈ సంవత్సరం 26.129 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. మొక్కలు పెంపకం వల్ల పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని, తద్వారా కాలుష్యం నుండి ప్రజలకు రక్షణ కలుగుతుందని అన్నారు. మనిషి మనుగడకు చెట్లు చాలా అవసరం అని చెట్లను పెంచడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణంలో మనిషికి ఆహ్లాదకరమైన జీవనయానం సమకూరుతుందని ఆయన తెలిపారు. మానవాళి మనుగడకు మొక్కలు చాలా అవసరమని మొక్కల ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి ఒక్క మొక్క సంరక్షణను బాధ్యతగా చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ నరేష్, జడ్పి సీఈవో విజయలక్ష్మి అదనపు డిఆర్డివో పసుమతి తదితరులు పాల్గొన్నారు.

# జయముఖిలో ఫార్మా పరిచయ్ కార్యక్రమం

<u>చెన్నారావుపేట, జులై 3,ప్రభాతవార్త</u>

మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలో బుధవారం ఫార్మా పరిచయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాసుదేవ మూర్తి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి శంకర్ రెడ్డి మరియు కళాశాల ఇన్చార్జ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగించారు. జీవితంలో క్రమశిక్షణ, సమయ పాలన యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకి హిత బోధ చేశారు. ఫార్మా రంగంలో అవకాశాలని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని కోరారు. మారుతున్న సాంకేతికతకి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి అని విద్యార్థులకి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు సభికులని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.




# కొర్లకుంట వీఆర్ఏ అక్రమ పట్టాల బాగోతం..!

## -గ్రామంలోని రైతుల భూములను తన పేరిట, కొడుకు పేరిట అక్రమంగా పట్టా

## -తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన రైతులు

<u>మహాముత్తారం, జూలై 3, ప్రభాతవార్త</u>

మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామ వీఆర్ఏ ఆతుకూరి మల్లయ్య తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమ భూములను తన పేరుపై, తన కుటుంబ సభ్యుల పేర్లపై అక్రమంగా పట్టా చేసుకున్నాడని, మరోచోట భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నరని కొర్లకుంటకు చెందిన నలుగురు రైతులు మహాముత్తారం తహశీల్దార్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. కొర్లకుంట శివారులో 111/1 సర్వే నంబర్లో అత్కురి సమ్మయ్య తండ్రి॥ ఇందురుకు చెందిన 1.20 ఏకరాల భూమిని, సర్వే నంబర్ 209లో బోధ చిన్నన్నకు చెందిన 22 గుంటలు వీఆర్ఏ మల్లయ్య పేరుపై, మాధారం శివారులోని 152/1 సర్వే నంబర్‌లో వెన్నపు రెడ్డి రామయ్యకు చెందిన 35 గుంటలో 30గుంటలు వీఆర్వో మల్లయ్య కొడుకు పేరుపై అక్రమ పట్టా చేసుకోగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొర్లకుంట శివారులోని సర్వే నంబర్ 208/ఏ లోని 28గుంటల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నరని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఆత్కురి సమ్మయ్య, వెన్నపురెడ్డి రామ్ రెడ్డి, బోధ మనెక్క, ఆత్కురీ పోచయ్య ఉన్నారు.

# పదవ వార్డులో వరద నీటి మళ్లింపు చర్యలు

<u>నర్సంపేట, జులై 3, ప్రభాతవార్త</u>




పదో వార్డులో గల కెఎంసి ఫార్మసీ ప్రక్కన కురిసిన వానలకు నిలిచిన నీటితో వార్డు సభ్యులు ఇబ్బందులకు గురవుతున్న కారణం చేత నీటిని తొలగించి జెసిబి సహాయంతో మొరంను పోయించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కార్యదర్శి, పదవ డివిజన్ అధ్యక్షులు మోటం రవికుమార్ పాల్గొన్నారు.

# సమాజ సేవ చేసేవారికి పదవి అక్కర్లేదు

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్**

*సంగెం, జూలై 3, ప్రభాతవార్త*

ప్రజాస్వామ్య స్వేచ్ఛాయుత భారతదేశంలో సమాజ సేవ చేసేవారికి పదవులు అక్కర్లేదని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిల పదవి కాలం జలైవల ముగియడంతో ఈ నేపథ్యంలో పరకాల నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపిల జడ్పిటిసిల, ఎంపిటిసిలకు ఆత్మీయ వీడ్కోల కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంగెం, గీసుగొండ, నడికూడ, పరకాల మడలాల్లో బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొని ఎంపిపిలను, జడ్పిటిసిలు, ఎంపిటిసిలను ఘనంగా సత్కరించారు. సంఘం మండల పరిధిలోని కూచన గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపిపి కళావతి, జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గీసుగొండ మండల పరిషత్ కార్యాలయంలో చివరి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం ఎంపిపి భీమగాని సౌజన్య, జడ్పిటిసీ పోలీస్ ధర్మారావులను, ఎంపిటిసిలను, ప్రకాష్‌రెడ్డి, శాలువాలతో



పూలబొకేలతో ఘనంగా సత్కరించారు. ఆయా మండలాల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సమాజ సేవ చేయాలనే దృక్పథం కలిగిన వారికి ప్రజా పదవులు అక్కర్లేదని, సేవ అనేది, మానవత దృక్పథంతో ముడిపడి ఉంటుందని దీనికి ప్రజాబలం అవసరం లేదని ప్రజలు తోడ్పాటు కావాలని దీనిలోనే ఆ వ్యక్తికి మరింత బలం చేకూరి సేవా దృక్పథం అలవరుతుందని అతనికి ప్రజల్లో బలం పెరుగుతుందని, దీంతో ప్రజాప్రతినిధిగా సేవ చేయడానికి సంపూర్ణంగా గుర్తింపు వస్తుందని ఆయన ఉద్ఘటించారు. అన్ని బలాల కంటే ప్రజాబలం మహోన్నతమైనదని ఈ బలాన్ని కాపాడుకోవడానికి ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వ్యక్తి స్వార్థము వీడి నీతి నిజాయితీ, నిబంధనలతో, గర్వం లేకుండా ప్రజాసేవ చేస్తే ప్రజల్లో మచ్చలేని నాయకుని మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి పెడుతాయని ఆయన సూచించారు. మండలాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటూ మండలాల అభివృద్ధి కోసం కష్టపడి తమ పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు వారిని అభినందించారు. ప్రజా జీవితంలో ఒక సారి అడుగు వేసిన తర్వాత అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం సేవ చేసే వారై నిజమైన రాజకీయ నాయకులు అని అన్నారు. భవిష్యత్‌లో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ముందుగా ఆ నాయకునిలో ఉండబడే గర్వం, ఇగో తత్వం విడనాడాలని ఆయన ఉద్బోదించారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాద కొండారెడ్డి, సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, సంగెం మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి, ఆయా మండలాల నాయకులు వీరగోని రాజ్‌కుమార్, రమేష్, పులి సాంబయ్య, కందకట్ల నరహరి, తదితర గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పర్వతగిరిలో ఎంపిటిసిలకు సన్మానం

*పర్వతగిరి, జూలై 3, ప్రభాతవార్త*



పదవీకాలం పూర్తియిన ఎంపిటిసీలను బుధవారం పర్వతగిరి ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడి మీటింగ్‌లో పాల్గొన్న ఎంపిపి కమల పంతులు, జడ్పిటిసి సింగులాల్, వైస్ ఎంపిపి రాజేశ్వర్‌రావు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ రోజుతో పదవీకాలం ముగుస్తుండటంతో అన్ని గ్రామాల ఎంపిటిసిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## సీజన్ వ్యాదులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజలకు అవగాహన కల్పించాలి

*పర్వతగిరి, జూలై 3, ప్రభాతవార్త*



వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాదులపై గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖ అధికారులపై ఉందని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాలు మొదలు కావడంతో ప్రజలు అనేక సీజన్ వ్యాధులకు గురై అవకాశం ఉంది. కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి ఎలాంటి వ్యాధులకు ప్రజలు గురికాకుండా చూడవలసిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు సిబ్బంది సమయం పాలన పాటించకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్దకు ప్రజలు వచ్చి నిరాశతో వెనుతిరిగి ప్రైవేటు హాస్పిటల్‌కు వెళ్లవలసిన పరిస్థితులకు ప్రభుత్వ, వైద్య అధికారులే ప్రధాన కారణమని ఆయన మండిపడ్డారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రభుత్వం ఆసుపత్రులకు సక్రమంగా విధులు నిర్వహించని డాక్టర్స్‌పై జిల్లా వైద్యాధికారులు పర్యావేక్షణ చేయవలసిన అవసరముందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులకు సమయపాలన పాటించని వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంక్షేమ సంఘం మండల కన్వీనర్ దొమ్మటి వీరస్వామి, ఆర్ఎస్‌పి నాయకులు రాపాక ప్రకాశం, దుబ్బారా సురేందర్, బానోతు పుణ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తను చనిపోతూ మరో ఇద్దరికి నేత్ర దానం

*పర్వతగిరి, జూలై 3, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలం దేవిలాల్ తండాకు చెందిన గుగులోతు యాకుబ్ కుమారుడు గుగులోతు భీక్య నాయక్ అనారోగ్యంతో మంగళవారం రాత్రి 9:47 నిమిషాలకు ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. తన కుటుంబ సభ్యుల అంతీకారంతో రామాయమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఐ బ్యాంక్ వారికి తను చనిపోతూ మరో ఇద్దరికి తన రెండు కళ్ళను దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బాలు, గుగులోతు వీరన్న, గుగులోతు వెంకన్న, గుగులోతు సుధాకర్, బానోతు బాలాజీ, బానోతు సంతోషన, గుగులోతు రవి, గుగులోతు బాలాజీ, గుగులోతు చందు, గుగులోతు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వనమహోత్సవం

*పర్వతగిరి, జూలై 3, ప్రభాతవార్త*



పర్వతగిరిలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి కమల పంతులు నాయక్ ఆధ్వర్యంలో వన మహోత్స వ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను విరివిగా నాటి పర్యావరణ సమతౌల్యతను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సింగిలాల్, వైస్ ఎంపిపి రాజేశ్వర్‌రావు, జడ్పి కోఆప్షన్ సర్వర్, ఎంపీవోడీవో శంకర్‌నాయక్, ఎంపివో పాక శ్రీనివాస్, అన్ని గ్రామాల ఎంపిటిసి సభ్యులు, ఏపీవో, ఈసీ, టీఏ, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ ఫ్లైట్ క్యాడెట్ వెంకటేశ్వరరావుకు అభినందనలు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 3 ప్రభాతవార్త :*

యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ ఫ్లైట్ క్యాడెట్ తక్కలపల్లి వెంకటేశ్వరరావు గత నెల కర్ణాటక రాష్ట్రం బీదర్‌లో జరిగిన ఎయిర్‌ఫోర్స్ అటాచ్‌మెంట్ నేషనల్ క్యాంపు యందు ఉత్తమ ప్రతిభను గుర్తించి ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్ ఆఫ్ బీదర్ స్టేషన్ ఎయిర్ కామడోర్ అభిజిత్‌నైనే క్యాడెట్ యొక్క ప్రతిభను గుర్తించి బహుమతి అందచేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి అభినందించారు. ఈకార్యక్రమంలో ఫ్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్ పాల్గొన్నారు.



## రెండు రాష్ట్రాల సమస్యల పరిష్కారం కోసం సమావేశం స్వాగతిస్తున్నాం

**- ప్రజావేదిక రాష్ట్ర ఛైర్మన్ డా.తిరునాహరి శేషు**

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 3 ప్రభాతవార్త :*



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రుల మధ్య సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6వ తేదీన సమావేశం జరగబోతుండటాన్ని స్వాగతిస్తున్నామని ప్రజావేదిక రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు ఒక ప్రకటనలో తెలియచేశారు. రెండు రాష్ట్రాలు ఏర్పడి ఒక దశాబ్దం అవుతున్నా రెండు రాష్ట్రాలకు విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు నెరవేరకపోవడం, రెండురాష్ట్రాల మధ్య సంస్థలు కార్పోరేషన్ల విభజన జరగకపోవడం, రెండు రాష్ట్రాల మధ్య సమస్యలపరిష్కారం కాకపోవడం రెండురాష్ట్రాలకు మంచి కాదన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం కొన్ని అంశాలపై స్పష్టత, కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలలో కనిపిస్తుందన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన హామీల సాధనలో ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ వెనుకబడిపోయిందనే విషయాన్ని గుర్తుచేస్తున్నామన్నారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో, ఉక్కుపరిశ్రమ విషయంలో, జాతీయ విద్యాసంస్థల విషయంలో రెండురాష్ట్రాలకు అన్యాయం జరిగిందనేది వాస్తవమన్నారు. సంస్థలు, కార్పోరేషన్ల విభజన కంటే రెండురాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారాలు వెతకాలని, 2023, నవంబరు 30న ఆంధ్ర పోలీసులు నాగార్జున సాగర్ డ్యాంపైకి వచ్చి అనధికారికంగా గేట్లు ఎతినత నీళ్ల విడుదల చేసిన సంఘటనలు ఉద్రిక్తతలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కేఆర్ఎంబిలో నీటి వాటా పునఃపంపిణీ జరగాలని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటి తరలింపు చౌర్యం, ముంపు మండలాలు భద్రాచలం వరద ముంపుకు పరిష్కారం 6756కోట్లరూపాయల విద్యుత్ బకాయిలు, 495కోట్ల రూపాయల సీఎస్ఎస్ నిధుల విషయాలపై సమావేశంలో చర్చకు రావాలని ప్రజలు, ప్రజావేదిక కోరుకుంటుందన్నారు.

## దూరవిద్య డిగ్రీ పరీక్షలో IIమంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 3 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్శిటీ పరిధిలో నిర్వహిస్తున్న బీఏ బీకాం బీఎస్సీ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 11మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

# రైస్ మిల్లర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

**కస్టం మిల్లింగ్ చార్జీలు, కస్టోడియన్**
**డ్రైఏజ్ చార్జీలకు నోచుకోని రైస్ మిల్లర్లు**
**ఎఫ్‌సిఐ అధికారుల కొర్రీలతో మిల్లర్ల ఇబ్బందులు**
**అన్నింటిని ఓర్చుకొని సిఎంఆర్ బియ్యం సరఫరా**
**పరిస్థితులు ఇలాగే కొనసాగితే మిల్లర్ల మనుగడ కష్టం**
**మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ**

**ములుగు, జూలై 3, ప్రభాతవార్త :**

రైస్ మిల్లర్ల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ కోరారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన బుధవారం ప్రభాతవార్త తో ప్రత్యేకంగా మాట్లాడుతూ మిల్లర్ల ఇబ్బందులను క్షుణ్ణంగా వివరించారు. గత ప్రభుత్వ హయాం నుండి సిఎంఆర్ ధాన్యం విషయంలో మిల్లర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని అన్నారు. అటు అధికారులు, ఇటు ప్రభుత్వం ఒత్తిళ్లతో మిల్లర్లు సిఎంఆర్ ధాన్యం దిగుమతి చేయడం జరిగిందని, బియ్యం పాసింగ్‌లో ఎఫ్‌సిఐ అధికారులు మిల్లర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం రబీ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యంలో కొంత ధాన్యం తడిసిందని, రంగు సైతం మారిందని అన్నారు. నూతన ప్రభుత్వం తడిసిన ధాన్యం, రంగు మారిన ధాన్యం సైతం కొనుగోలు కేంద్రాలు తీసుకోవాలని, మిల్లర్లు కోతలు విధించరాదని అధికారులు మిల్లర్లపై ఒత్తిడి తీసుకు వచ్చారని అన్నారు. దీనితో జిల్లాలోని రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతిలో రైతులను ఇబ్బందులకు గురిచేయలేదని, మిల్లులకు వచ్చి ధాన్యం లో తరుగు తీయలేదని అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ (సివిల్ సప్లై) నిబంధనల ప్రకారం ఒక క్వింటాలు సిఎంఆర్ ధాన్యంను మిల్లింగ్ చేస్తే 67 కిలోలు బియ్యం రావాలని, అట్టి బియ్యాన్ని ప్రభుత్వానికి సరఫరా చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో ఎఫ్‌సిఐ బియ్యం తీసుకోవడం డిసెంబర్‌లో ప్రారంభించాల్సి ఉండగా మార్చి లో ప్రారంభించందని దీనితో మిల్లింగ్ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎఫ్‌సిఐ సిఎంఆర్ బియ్యం తీసుకోవడానికి మార్చి నెలను ఖరారు చేయగా, ఎండలు తీవ్రత కారణం, హమాలీల కొరత వలన బియ్యం మర అడించలేక పోయామన్నారు. అయితే ఎఫ్‌సిఐ అధికారుల తీరుతో ఎండలు తీవ్రంగా (50 డిగ్రీలు) ఉండటం కారణంగా ధాన్యం కటింగ్ అయిందని బియ్యం దిగుబడి తగ్గిందని, నూకలు, పరం ఎక్కువగా వచ్చిందని తెలిపారు. క్వింటాలు సిఎంఆర్ ధాన్యం మర అడిస్తే కేవలం 55 కిలోల వరకు మాత్రమే బియ్యం వస్తుండటంతో మిల్లర్లు నష్టాల పాలయ్యే పరిస్థితి నెలకొందని రైస్ మిల్లర్ అసోయేషన్ జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ ఆవేదన చెందారు. బియ్యానికి ఎఫ్‌సిఐ ఎంఐటి పరీక్ష చేయడం ద్వారా ఎఫ్‌సిఐకి పంపిన బియ్యాన్ని రిజెక్ట్ చేస్తున్నారని, ఈ కారణంగా ఒక్కొక్క లారీకి రూ. 88 వేల 500 లు నష్టం వస్తుందని ఆయన తెలిపారు. ములుగు జిల్లా లో 1001 రకం ధాన్యం కారణంగా సిఎంఆర్ రైస్ మిల్లర్లు ఇబ్బందులు పడుతుందగా, జిల్లా కలెక్టర్, వ్యవసాయాధికారులు, అసోసియేషన్ కమిటీ సభ్యుల సహకారంతో ఆ రకం వరిని సాగు చేయకుండా రైతుల్లో అవగాహన కల్పించామని దీనితో ఆ రకం సాగు తగ్గిందని అన్నారు. ప్రస్తుతం 1064, స్వర్ణ, 1318 రకం వరి వంగడాలను సాగు చేసే విధంగా రైతుల్లో చైతన్యం తీసుకురావడం జరిగిందని సతీష్ కుమార్ కాట్రగడ్డ వివరించారు. అయితే రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో వరినాట్లు సకాలంలో వేయకపోవడంతో పంట చేతికి ఆలస్యంగా వస్తుందని, దీనితో అకాల వర్షాలు వచ్చి రైతులు పంట నష్టపోవడం, వరి ధాన్యం తడవడం తో అధికారుల ఒత్తిడితో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు పంపడంతో రైతులతో పాటు మిల్లర్లు కూడా నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విధానాలను పాటిస్తున్న ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా కారణంగా మిల్లర్లు క్వింటాలు కు 67 కిలోల బియ్యం రావాల్సి ఉండగా కేవలం 55 కిలోలు



మాత్రమే వస్తున్నాయని, మిగతావి పన్నెండు కిలోలు ఊక, తవుడు, పరం వస్తుందని, అన్ని లెక్కలు తీస్తే ఒక క్వింటాలు ధాన్యం బియ్యంగా మార్చడానికి అయ్యే ఖర్చు అధికం కావడంతో నష్టాలపాలవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ విధానాల కారణంగా ములుగు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఒక క్వింటాలు ధాన్యం మిల్లింగ్ చేయాలంటే రూ. 177 లు అవుతుందని, బై ప్రాడక్ట్స్ విక్రయిస్తే దానికంటే అయ్యే ఖర్చు ఎక్కువ అవుతుందని పేర్కొన్నారు. సిఎంఆర్ ధాన్యం మిల్లింగ్ చార్జ్ క్వింటాలుకు రా రైస్ అయితే కేవలం రూ. 10, బాయిల్డ్ రైస్ అయితే రూ. 20 లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు అవి కూడా ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించలేదని ఆయన పేర్కొన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రైస్ మిల్లర్ల మనుగడ కష్టమని మరో రెండేళ్లలో మిల్లులు మూత పడుతాయని ఆయన తెలిపారు. 2019, 2020 పంవత్సరానికి సంబంధించిన సమయంలో జిల్లాలో డిఫాల్ట్ (2) మిల్లుల కారణంగా సిఎంఆర్ చేసిన మిల్లర్లకు కష్టం చార్జీలు చెల్లించలేదని అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ కుమార్ కాట్రగడ్డ వివరించారు. దీనితో మిల్లర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐ విధానాలతో రైస్ మిల్లర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ నష్టాల పాలవుతున్నారని ఆయన ఆవేదన చెందారు. రైస్ మిల్లర్లు నష్టపోకుండా ఉండాలంటే ప్రభుత్వం కస్టం మిల్లింగ్ చార్జీలు రా రైస్ అయితే రూ. 100 లు, బాయిల్డ్ రైస్ అయితే రూ. 150 లు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మిల్లింగ్ చార్జీలతో పాటు కస్టోడియం చార్జీలు, డ్రై ఏజ్ ఇవ్వాలని ఇవ్వాలని అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ కాట్రగడ్డ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు వాసుదేవ రెడ్డి, కోశాధికారి ఆరె విజెందర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో రైతు భరోసా కార్యక్రమం

**హాజరైన ఏడి శ్రీపాల్, ఏఓ కళ్యాణి**
**ప్రతీ రైతుకు రైతు భరోసా వర్తింపజేయాలి**
**సింగిల్ విండో చైర్మన్ ఎర్రబెల్లి గోపాల్ రావు**
**సింగిల్ విండో వైస్ చైర్మన్ తండ నగేష్**

**వెంకటాపూర్, జూలై 3, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకమండలి రైతు వేదికలో బుధవారం మండల వ్యవసాయాధికారిణి కళ్యాణి అధ్యక్షతన రైతు భరోసా పథకం అమలు పరుచుటకు రైతుల సలహాలు సూచనల కోసం ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు కె. శ్రీపాల్ ముఖ్య అతిథిగా హాజరు కాగా డిసిసిబి డైరెక్టర్, లక్ష్మీదేవిపేట సింగిల్ విండో చైర్మన్ ఎర్రబెల్లి గోపాల్ రావు, వైస్ చైర్మన్ తండ నగేష్‌లు పాల్గొన్నారు. రైతు భరోసా పథకంలో ఎంటువంటి మార్పులు చేస్తే రైతులకు లాభసాటిగా ఉంటుందో రైతుల అభిప్రాయాలను సేకరించాలని సొసైటీ పాలక మండలి సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి గోపాల్ రావు మాట్లాడుతూ సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. కౌలు రైతులకు సైతం రైతు భరోసా పథకాన్ని వర్తింప జేయాలని తెలిపారు. అదే విషయాలను రైతులు తీర్మాణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు, పాలక మండలి సభ్యులు నక్క సదయ్య, గంద్రకోట మధూకర్, అజ్మీర సదర్ లాల్, గాజవేని ప్రమీల, రైతులు తండ రమేష్, కొంద తిరుపతి, పెంచికాల నాగయ్య, గట్టు శ్రీనివాస్, గోండ సారంగపాణి. పీఏసీఎస్ సీఈఓ రాజు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## కళాశాల అభివృద్ధికోసం కృషిచేస్తాం

**జిల్లా ఇంటర్ అధికారి పుల్లఖండం వెంకటేశ్వర్లు**

**వెంకటాపురం(నూగూరు), జూలై03, ప్రభాతవార్త:** చీ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి పుల్లఖండం వెంకటేశ్వర్లు బుధవారం నాడు



సందర్శించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కళాశాలకి అన్నివిధాల అండగా ఉంటామని కావాల్సిన మౌళిక సదుపాయాలకి కృషిచేస్తాం అని ఇప్పటి వరకు ప్రవేశాల సంఖ్య సంతృప్తికరంగా ఉందని ఇంకా పెరగవలిసిన అవసరం ఉంద న్నారు. త్వరలోనే క్లాసులు ప్రారంభిస్తాం అని అన్నారు. మౌళిక సదుపాయాల కోసం జిల్లా పరిషత్ పాఠశాల పూర్వవిద్యార్ధులు కుర్చీలు, ఫ్యానులు, వాటర్‌క్యాన్‌లు సమకుర్చడం పట్ల అయన ఆనందం వ్యక్తం చేశారు ఇదే స్పూర్తిగా తీసుకోని మరింత మంది దాతలు ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధికి కృషిచేయాలన్నారు అనంతరం విద్యార్ధులకి ప్రభుత్వం అందించే నూతన పాఠ్యపుస్తకాలను అందజేశారు ఈకార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అకడమిక్ ఇంచార్జీ డా. అమ్మిన శ్రీనివాస రాజు, ఉన్నతపాఠశాల హెచ్‌ఎం జివి సత్యనాం ́యణ, పూర్వవిద్యార్ధులు పోన్నాడ రామకృష్ణ, కోండూరి ప్రసాద్, బోల్లె సునీల్, దంతెనపల్లి ఆదినారయణ, గోపాల్, అశోక్, శ్రీకాంత్ పాల్గోన్నారు.

## మండలంలో వైద్యశిభిరం

**లక్ష్మీనర్సాపూర్‌లో రాపిడ్ సర్వేచీ**

**మంగపేట జూలై3, ప్రభాతవార్త**

వర్షాకాలం కారణంగా కాలానుగున వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జ్వరాలు నివారించేందుకు మంగపేట మండలంలోని లక్ష్మీనర్సా పూర్‌లో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం బ్రాహ్మణపల్లి వైద్య బృంథం బుధవారం రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. ప్రతీ సంవత్సరం మంగపేట మండలంలోని గ్రామాలల్లో సీజనల్ వ్యాధులు వ్యాపించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందులో బాగంగానే ఈసంవత్సరం రానున్న వర్షాకాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత, ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటించాలని బ్రాహ్మణపల్లి వైద్యాధికారి కారం నిఖిల్ సూచించారు. ఎవరికైనా జ్వరం వచ్చినట్లైతే వెంటనే ప్రభుత్వ వైధ్యశాలను సంప్రదించాలని ఆయన సూచించారు. వ్యాధి ప్రారంభంలోనే తగు జాగ్రత్తలు, తగిన చికిత్స చేయించు కోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లి సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గోన్నారు.



# బిల్ట్ కార్మికులకు న్యాయం చేయాలి. లాయర్ గణేష్

**సమావేశం జరుగుతుండగా పీఎఫ్ కార్మికుల ఆంధోళన**

**పీఎఫ్ కార్మికులను పట్టించు కోవడం లేదంటూ ఆగ్రహం**

**వారం రోజుల్లో సమస్యపై ఓ క్లారిటీ**

**కోర్టు ఇచ్చింది ఎంత కార్మికులకు అందింది ఎంత**



**మంగపేట జూలై3, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్‌లో పని చేసిన కార్మికులకు బిల్ట్ యాజమాన్యం అన్యాయం చేసిందని మాకు న్యాయం చేయాలని కోరుతూ విశాఖపట్నం హైకోర్టు లాయర్ ఆకుల గణేష్, భార్యా ఆకుల వాసంతి దంపతులను బిల్ట్ కార్మికులు గత కొంత కాలం క్రితం సంప్రదించడంతో వారు ఇక్కడి కార్మికుల సమస్యను తెలుసుకోవడం కోసం బుధవారం కమలాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. అదే సమయంలో పీఎఫ్ కార్మికులు అక్కడకు చేరుకుని తమను పట్టించు కోవడం లేదని తమకు అన్యాయం జరిగిందని పర్మినెంట్ కార్మికులతో వాగ్వాదానికి దిగారు. అక్కడ కొంత సేపు గందరగోల వాతావరణం నెలకొంది.

హైకోర్టు లాయర్ గణేష్‌కి కార్మికులు వారికి జరిగిన అన్యాయాన్ని వివరించారు. గతంలో కార్మికులు తమకు అన్యాయం జరిగిందని ఎన్‌సీఎల్‌టీ కోర్టులో కేసు వేశారు. అప్పుడు అందరి వాదనలు విని కార్మికులకు 69కోట్లు ఇవ్వాలని ఆదేశించడంతో యాజమాన్యం కార్మికులకు రెండు విడతలుగా డబ్బులను జమ చేసింది అయితే 18నుండి 19కోట్లు మాత్రమే తమకు అందాయని కార్మికులు చెప్పడంతో వాటి వివరాలు తీసుకుంటానని గణేష్ కార్మికులకు తెలిపారు. బిల్ట్‌లో పని చేసి రిటైర్‌మెంట్ అయిన కార్మికులు 68మంది కోర్టులో కేసు వేశారు ఆకేసులో కార్మికులు గెలవడంతో వారికి పరిహారం ఇచ్చారని దానిలో కూడా తక్కువగా డబ్బులు ఇచ్చారని బాదితులు లాయర్‌కు తెలిపారు. అదే విధంగా ఈమధ్య కార్మికులు కలెక్టర్‌ను కలిస్తే కార్మికులకు 18నుండి 19కోట్లు ఇచ్చారని తెలిసిందని కార్మికులకు కలెక్టర్ చెప్పారని వారు తెలిపారు. ఈవిషయంపై మాట్లాడిన గణేష్ బిల్ట్‌ను గత 10సంవత్సరాల క్రితం మూసి వేసిన యాజమాన్యం కార్మికుల కుటుంబాలకు తీరని అన్యాయం చేసిందని కార్మికుల సమస్యలు పూర్తిగా వినడం జరిగిందని అయితే ఎన్‌సీఎల్‌టీ కోర్టు ఏవిధంగా కార్మికులకు న్యాయం చేసిందో తెలుకుంటానని ఈకేసును ఒక్క వారం రోజుల్లో పూర్తిగా స్టడీ చేసి దాని వివరాలను తెలియజేస్తానని కార్మికులకు తెలిపారు. అసలు కార్మికులకు ఏవిధంగా డబ్బులు వేశారో తెలుసుకోవాలని వేసిన డబ్బులు జీతమా లేక గ్రాడ్యుటీనా అని వివరాలు సేకరించాలని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే కార్మికుల కేసుపై పూర్తి వివరాలు తెలుసుకుని కార్మికులకు తెలియజేస్తానని ఆయన తెలిపారు. కార్మికులకు చెల్లించిన డబ్బుల్లో అన్యాయం జరిగితే కోర్టులో కేసు వేద్దామని కార్మికులకు గణేష్ తెలిపినట్లు సమాచారం. ఈసమావేశంలో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.









## సమ్మక్క, సారలమ్మ జిల్లాగా పేరు మార్చేందుకు ప్రత్యేక గ్రామ సభ

**ఏటూర్‌నాగారం, జూలై 03, ప్రభాతవార్త:**

ప్రస్తుతం ములుగు జిల్లాగా జిల్లాను సమ్మక్క, సాలరమ్మ ములుగు జిల్లాగా నామకరణం చేసేందుకు స్థానిక గ్రామ పంచాయతీ



కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రత్యేక గ్రామ సభను బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. పంచాయతీ ప్రత్యేక పరిపాలన అధికారి టివీఆర్ దామోదర స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభలో గ్రామంలోని పలువురు గ్రామ ప్రముఖులు, ప్రజలు హాజరై తమ తమ అభిప్రాయాలను వక్తం చేశారు. అనంతరం ములుగు జిల్లాను సమ్మక్క, సారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం చేయడానికి చర్చించుకొని ఏకగ్రీవంగా తీర్మాణించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఎంపిపి అంతటి విజయ నాగరాజు, ఎంటిటిసి గుడ్ల శ్రీలత దేవేందర్, బీజేపి నాయకులు వావిలాల జనార్ధర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు వావిలాల స్వామి, బిఎస్‌పి నాయకులు నకిరకంటి సురేష్, సురేందర్, లొటపిటల రాజేష్, బాసాని శేఖర్, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, బిల్ కలెక్టర్‌లు సర్వ వెంకయ్య, కుమార్, లక్ష్మీ నారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రముఖులు, ప్రజలు హాజరైనారు.

## లక్ష్మీదేవిపేట పాఠశాలలో మృత్యు కుహరం

**ఇంకుడు గుంత పేరుతో ఈజీఎస్ పనులు**

**అసంపూర్తిగా వదిలి వేసిన అధికారులు**

**ఓ వైపు అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల**

**మరోవైపు జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల**

**పనులు పూర్తి చేయాలని గ్రామస్థుల డిమాండ్**

**ములుగు, జూలై 3, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంత పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంకుడు గుంత పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలి వేశారు. వర్షాకాలం అయినందున సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలకే లోతైన ఇంకుడు గుంత నీటితో నిండిపోయింది. సుమారు పది ఫీట్ల పొడవు, ఐదు ఫీట్ల వెడల్పు, ఆరు ఫీట్ల లోతుతో ఉన్న ఈ ఇంకుడు గుంత విద్యార్థుల పాలిట ప్రాణాంతకంగా మారింది. పాఠశాలలో అసంపూర్తిగా పనులు ఉండటంతో పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను కోరినప్పటికీ పట్టించుకోలేదని గ్రామస్థులు తెలిపారు. గత సంవత్సరం లో పనులు ప్రారంభించి గుంత తీసి, మెటల్ (కంకర) వేసి పనులు చేయకుండా వదిలి వేశారు. ఈ ఇంకుడు గుంత పనులకు గాను ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి రూ. 13,240 లు మంజూరు కాగా పనులు ప్రారంభించారు. ఏ కారణం చేతనో కాని పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలి వేయడంతో విద్యార్థుల పాలిట శాపంగా మారనుంది. గత విద్యా సంవత్సరం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమానికి వచ్చిన వెంకటాపూర్ ఎంపీడీఓ సైతం ఈ అసంపూర్తిగా



ఉన్న ఇంకుడు గుంతను పరిశీలించారు. పాఠశాల పని దినాలలోనే కాకుండా సెలవు రోజుల్లో సైతం పిల్లలు పాఠశాల ఆవరణలోకి వచ్చి ఆడుటకుంటారు. అనుకోకుండా అందులో జారి పడితే విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారుల స్పందించి వెంటనే ఇంకుడు గుంత పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు కోరుతున్నారు.

## గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలి

**బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి**

**మంగపేట జూలై3, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని గ్రామాలల్లో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు వ్యాధులకు గురి కాకుండా వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకుని గ్రామాల్లో వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ సోషల మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే గ్రామాల్లో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు, విజృంభిస్తున్నాయని శ్రీహరి అన్నారు. గ్రామాల్లో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వైధ్య శిభిరాలు గ్రామాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికీ మండలంలోని మూరు మూల గ్రామాలల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయక పోవడంతో గ్రామాల్లో ఉన్న ప్రజలు వ్యాధుల బారిన పడి ఆర్ఎంపీ వైధ్యుల వద్ద కు, ప్రైవేట్ వైద్యశాలల్లో వేలాధి రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే ప్రతీ గ్రామంలో ప్రత్యేక వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రజలకు మందులు అందించాలని, ప్రజలు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు గురి కాకుండా చూడాలని ఆయన కోరారు.

## జాకారం సోషల్ వెల్ఫేర్ స్కూల్ సమస్యలు పరిష్కరించాలి

**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ**

**నాయకులు భూక్య జంపన్న నాయక్**

**ములుగు, జూలై 3, ప్రభాతవార్త :** జాకారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ములుగు మండలంలోని జాకారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించి వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వసతి గృహం పై కప్పు కూలే పరిస్థితి ఉందని, స్కూల్ ఆవరణలో పాములు తిరుగుతున్నాయని, పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్థానిక రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ని పలు సమస్యలపై ప్రశ్నించడం జరిగిందని తెలిపారు. పాఠశాల యాజమాన్యం త్వరలోనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో లోపాలు గుర్తించడం పట్ల విఫలమైందని, అలాగే విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిండంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ లో విద్యావ్యవస్థలో నాణ్యతాయుతంగా విద్య బోధన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, రిటైర్డు ఆర్మీ రాజేందర్, పాడియా చంటి, సురేష్ రెడ్డి, పోరిక కిషోర్, శంకర్ రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల మన్ననలు పొందినప్పుడే ప్రజాప్రతినిధులకు గౌరవం

**-పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల, జూలై 3, ప్రభాతవార్త*



ప్రజల మన్ననలు పొందినప్పుడే ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం అభిస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో ఆంజనేయులు అధ్యక్షతన జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ విరమణ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవలో ప్రజా ప్రతినిధుల కృషి కీలకమని, 5 సంవత్సరాలుగా ప్రజలకు అందు బాటులో ఉంటూ గ్రామాలను అభివృద్ధి గావించడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని అన్నారు. ఎంపీటీసీలు పదవీ కాలంలో ఉత్సవ విగ్రహాలుగా మిగిలామే తప్ప సాధించిందేమీ లేదని, ఈ వ్యవస్థ బలోపేతానికి గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మండల పరిషత్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నది అని తెలిపారు. ప్రజాప్రతినిధికి తమ పదవీ కాలంలో చేసిన అభివృద్ధి పనులే చివరి వరకు గుర్తింపు నిస్తాయన్నారు. నాయకులు పదవులతో నిమిత్తం లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం పని చేయాలన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారు అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎంపీటీసీలు సభ్యులు సర్పంచులు ఎంపీపీ జడ్పీటీసీ పని చేయాలని సూచించారు. గ్రామాల్లో సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విరమణ పదవికే కానీ ప్రజాసేవకు కాదు

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**-ఎంపీపీ, ఎంపిటిసిల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**

*కాటారం, జూలై 3, ప్రభాతవార్త*



కాటారం మండల ఎంపీపీ మరియు ఎంపీటీసీల పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ అనంతరం ఎంపీపీ మరియు ఎంపీటీసీలకి శాలువాలతో సత్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ..విరమణ పదవికే కానీ ప్రజా సేవకి కాదని, పదవి కాలం ముగిసిన నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించేలా చూడాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. భవిష్యత్తులో ప్రజల సహకారంతో వివిధ ఉన్నతమైన పదవులు చేజిక్కించుకుని రాణించాలంటు మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీఓ ఉపేంద్రయ్య, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, వైస్ ఎంపిపి వీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, ఎంపిటిసిలు మహేష్ రవీందర్ రావు, జాడి మహేశ్వరి-రమేష్, రూపదేవి, ఉడుముల విజయ రెడ్డి, బోడ మమత-నరేష్, బండం రాజమణి, అబ్దుల్ అజీజ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఐలినేని నవీన్ రావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి సుగుణ, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, భూపెల్లి రాజు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు ప్రజలకు వారధిగా పని చేయాలి

**-పదవులు కాదు ప్రజాసేవే శాశ్వతంగా నిలిచిపోతుంది...**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఘనంగా మండల పరిషత్ పాలకవర్గ వీడ్కోలు**

*రేగొండ, జూలై 3, ప్రభాతవార్త*



ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు వారధిగా పనిచేయాలని అప్పుడే గుర్తింపు ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పున్నం లక్ష్మి రవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో వఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొక్కలు నాటారు. ఎంపీపీ త పాటు ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యుని పదవి కాలం ముగుస్తుండడంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారందరిని మెమెంటతో సత్కరించి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఎంపీటీసీలు చేసిన కృషి అభినందనీయం అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఎంపీటీసీల సేవలు మరువలేనివని అన్నారు. గ్రామాల్లో ప్రకృతి వనులు, సీసీ రోడ్లు, డంపింగ్ యార్డ్లు, వైకుంఠ దామలు ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. నిస్వార్థంగా సేవలందించిన ప్రజా ప్రతినిధులుగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. పదవులు ఎప్పటికి శాశ్వతం కాదని మనం చేసిన పనులే మనకు గుర్తింపునిస్తాయని అన్నారు. పదవులే కాదు ప్రజాసేవే శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ, గోరికొత్తపల్లి మండల ప్రజల తరుపున ఎంపీటీసీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ సేవలు గుర్తించి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సత్కరించిన ఎమ్మెల్యేకు ఎంపీటీసీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సాయిని విజయ, జాల్లా ప్రత్యేక అధికారి సామ్యూల్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, పిఏసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, ఎంపీటీసీలు మైస సుమలత బిక్షపతి, శనిగరపు వెంకన్న, కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, అయిలి శ్రీధర్ గైడ్, జూపాక రమేష్, దుగ్యాల సునీత రాజేశ్వర్ రావు, అబ్దుల్ హమీద్, సూర స్వాతి సుధాకర్ రావు, సందెల స్వప్న రాంబాబు, గండు కుమారస్వామి, గంట గోపాల్, బొట్ల కవిత స్రామాట్, వెంగల సుజాత, కో-ఆప్షన్ మెంబర్ రియాజ్ పాషా, నాయకులు గుటోజు కిష్టయ్య, మోడెమ్ ఉమేష్ గౌడ్, మండలంలోని వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని
# ఎమ్మెల్యేకు వినతిపత్రం

*నర్సింహులపేట, జూలై 3, ప్రభాతవార్త*

గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసంఘం అధ్యర్యంలో బుధవారం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం హాయాంలో సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలను ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని గీతా కార్మికులను సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరినట్లు అసంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మిక సంఘం మండల నాయకులు గుండగాని వెంకన్న, సతీష్, రమేష్, శ్రీను, ఉపేందర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమరం ఎప్పుడో...?

**-నేటితో ముగియనున్న ఎంపిటిసిల పదవీకాలం**

**-ఇప్పటికే పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన**

**-ఆశావాహులకు తప్పని ఎదురుచూపులు**

*పరకాల-(ప్రభాతవార్త):*



స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించకపోవడంతో ఆశావాహులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఇప్పటికే ముగిసిపోగా..జూలై 4తో మండల పరిషత్, జడ్పిటిసి పదవీకాలం ముగియనుంది. షెడ్యూల్ ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్నికల తంతును ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేయాల్సి ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, అంతలోనే పార్లమెంట్ సాధారణ ఎన్నికల షెడ్యూల్, ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో ఈ ప్రక్రియ పూర్తికావడానికి చాలా సమయం పట్టింది. పంచాయతీలకు గడిచిన జనవరిలోని ఎన్నికలను నిర్వ హించాల్సి ఉంది. అలాగే మండల పరిషత్ జడ్పిటిసిలకు కూడా ఇప్పటికే ఎన్నిలకు నిర్వహించి ఎంపీపీ జడ్పిటిసిల పదవీకాలం ముగిసి పోగానే వారి స్థానంలో కొత్త ప్రజాప్రతినిధులకు బాధ్యతలను అప్ప గించాల్సి ఉంది. కుల గణన నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత రిజర్వేషన్ల మార్పులు చేయాలని యోచిస్తోంది. ఈ లెక్కన స్థానిక ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాగే అవకాశం కనిపించడం లేదు.

## మున్సిపల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*మహబూబాబాద్, జూలై3, ప్రభాతవార్త*



మున్సిపాలిటిలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షుడు వి.శ్రీనివాస్ కోరారు. బుధవారం మున్సిపల్ ఉద్యోగ సంఘ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్‌కు సంబధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుండి మున్సిపల్ శాఖలోకి గత ప్రభుత్వం సర్దుబాటు చేసిన గ్రామ రెవెన్యూ అధికారులను మున్సిపల్‌శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ల సీనియారిటిగా పరిగణించి దానిని సరిచేసి వారు మున్సిపల్ శాఖలో పనిచేయుటకు వచ్చిన రోజు నుండి జూనియర్ అసిస్టెంట్ సినియారిటిలో చేర్చాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ నుండి వచ్చిన సిబ్బందికి అలాట్ చేసిన ప్రకారంగా మున్సిపల్ సిబ్బందికి అట్టి స్కేల్‌ను వర్తింప జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్‌లు లింగాల కుమార్, రామకృష్ణ, దిలీప్, కిషోర్, శ్రీనివాస్, లావణ్య, సింగు రమేష్, సుధాకర్, కిరణ్, మమ్ముట్టి, అనిల్, అన్సారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహాణ కలిగి ఉండాలి

**అదనపు ఎస్పీ చెన్నయ్య**

*నర్సింహులపేట, జూలై 3, ప్రభాతవార్త*



నూతన చట్టాలపై ప్రజలు అవగాహాణ కలిగి ఉండాలని జిల్లా అదనపు ఎస్పి చెన్నయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....బ్రిటిష్ కాలం నాటి నేరన్యాయ వ్యవస్థను ప్రక్షాళ చేసెలా కొత్తగా రూపొందించిన చట్టాలు జూలై 1నుండి అమలులోకి వచ్చాయని, నూతన చట్టాలతో సత్వర న్యాయం జరిగేలా అవకాశం ఉందన్నారు. ఐపిసి సెక్షన్లకు బదులుగా నూతనంగా (బిఎస్ఎస్)భారత నాగరిక సురక్ష సంహత్ పేరిట కేంద్రప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకొచ్చిందన్నారు. ఇకపై జరిగే నేరాలు ఈ పరిధిలోకి వస్తాయన్నారు. అనంతరం పలు రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్, పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంకోసం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా స్టేషన్‌ఘన్‌పూర్ మండలకేంద్రంలో ఆర్డీవోతో కలిసి బుధవారం స్థల పరిశీలన చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ బిల్డింగ్ నిర్మించేందుకు ప్రభుత్వ భూమి కేటాయించమని ప్రభుత్వ ఆదేశాలు జారీ అయినందున ఘన్‌పూర్ మండలం కేంద్రంలోని తలకాయల గుట్ట సర్వేనంబర్ 979, శివునిపల్లి రెవెన్యూ గ్రామశివారులో సర్వేనంబర్ 46ప్రభుత్వ భూములను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పరిశీలించిన సంబంధిత భూములను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంకొరకు అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారించుకొని ప్రతిపాదనలు పంపించాల్సిందిగా ఆర్డీఓను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సంద ర్శించి విద్యార్థులకు అందచేస్తున్న పౌష్టికాహారంపై సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. సరఫరా చేసిన ఆహార వస్తువులను పరిశీలించారు. నాణ్యమైన గుడ్లు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కందిపప్పును పరిశీలిస్తూ నాణ్యమైన వస్తువులు సరఫరా జరిగేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ పిల్లల ఎత్తు బరువులను పరిశీలించారు. పౌష్టికాహారం కొరకు అంగన్‌వాడీ కేంద్రానికి రాని పిల్లల విషయమై ఫోన్‌లో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. నిరుపేద విద్యార్థులు, గర్భిణీ స్త్రీల సంపూర్ణ ఆరోగ్యం కొరకు పౌష్టికాహారం అందేవిధంగా అంగన్‌వాడీ కేంద్రం ఉన్నదన్నారు. గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు నాణ్యమైన వస్తు వుల సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదే మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వందశాతం ఉత్తమ ఫలితాలు సాధించాలని, పదవ తరగతిలో 10జీపీఏ సాధించాలన్నారు. ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పని చేయాలని, విద్యార్తులను దత్తతగా తీసుకొని అత్యుత్తమ ఫలితాలు రాబ ట్టేందుకు కృషి చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజనపథకాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో వెంకన్న, ఆర్ఐ అర్జున్, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీ ఓనర్లకు హెచ్చరికలు జారీ చేసిన ఎస్పీ

మొదటి పేజి తరువాత

నిత్యం వందలాది ఇసుక లారీలతో ములుగు జిల్లాలోని పలు రహదారులు అత్యంత రద్దీగా ఉంటున్నాయి. అనేకసార్లు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. ఓవర్‌లోడ్‌తో వెళుతున్న ఇసుక లారీలు,ఎటువంటి వే బిల్లులు లేకుండా జీరో దందా చేస్తున్న పలు లారీలు, మద్యం సేవించి అతివేగంగా లారీలు నడుపుతున్న డ్రైవర్ల వ్యవహారం ఇటీవల ములుగు జిల్లాలో పోలీసుల అధికారుల తనిఖీలు పెద్ద ఎత్తున పట్టుబడుతున్నాయి. తెర వెనుక రహస్యంగా జరుగుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఈ దందాపై జిల్లా పోలీసు అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఉద్దేశ్యంతో ములుగు జిల్లాలోని ఇసుక క్వారీ కాంట్రాక్టర్లతో ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.శబరిష్ ఐపిఎస్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడం కొరకు కాంట్రాక్టర్లకి పలు నివారణ చర్యలను చేపట్టాలని, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇసుక క్వారీ నిర్వహకులకు సూచించారు. లారీల అతివేగం, మద్యం సేవించి లారీలను నడపడం ఇష్టానుసారంగా లారీలను రోడ్డుపై నిలపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇసుక లారీలకు వే బిల్లు లేకుండా ఒకే బిల్లు మీద రెండు సార్లు అక్రమంగా ఇసుక తరలించడం, పరిమితికి మించి లారీలలో అక్రమంగా ఇసుక ఓవర్ లోడ్ చేయడం, ఇలా ప్రతి అంశాన్ని కాంట్రా క్లర్లు గమనించి ఇసుక లోడ్ కోసం వచ్చే లారీ డ్రైవర్లకు వాటి ఓనర్స్‌కి మార్గదర్శకాలను సూచించాలని వారికి తెలియజేశారు. ఇసుక క్వారీ నిర్వహకులు రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా నివారణ చర్యలు చేపట్టాలని వారికి పలుస సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను తరలించిన అనధి కారికంగా లారీలను రోడ్డుపై నిలిపినా ఇకపై ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఇసుక క్వారీ నిర్వాహకులతో పాటు చట్ట విరుద్ధంగా ప్రవరిస్తున్న లారీలపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ డా.శబరిష్ ఐపిఎస్ ఇసుక క్వారీ నిర్వహకులను హెచ్చరించారు.



**మావోయిస్టుల పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి**

తెలంగాణలో మావోయిస్టు పార్టీ తన ఉనికిని కోల్పోయిందని మావోయిస్టుల పేరుతో ఎవరైనా ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వెంటనే ఫిర్యాదు చేయాలి తప్ప, ఎట్టి పరిస్థితుల్లో వారికి సహకరించరాదని, సహకరిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇసుక క్వారీల నిర్వహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డీ గితే మహేష్‌బాబా సాహెబ్ ఐపిఎస్, ఏఎస్పి ఏటూరునాగారం శివమ్, ఉపాధ్యాయ ఐపిఎస్, డిఎస్పీ ములుగు రవీందర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అరుగురు మిలిషియా సభ్యులను అరెస్ట్ చేసిన పోలీసులు


ములుగుక్రైం, ప్రభాతవార్త:

కొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పద స్థితిలో పారిపోతున్న అరుగురు వ్యక్తులను వెంబడించి పట్టుకోగా వారి వద్ద పేలుడు పదార్థాలు స్వాదీనం చేసుకోవడం జరిగింది. వారిని విచారించగా వారి ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీలో గత కొద్ది సంవత్సరాల నుండి మిలిషియా సభ్యులుగా పనిచేస్తున్నారని, నిషేదిత సిపిఐ మావోయిస్టు అగ్రనాయకుల ఆదేశాల మేరకు సాధారణ ప్రజలు, పోలీసులు అడవిలోకి రాకుండా వారిని చంపాలనే ఉద్దేశ్యంతో కాలిబాటలు వెంబడి మందు పాతరలు అమర్చడానికి వచ్చామని గతంలో సైతం బుబిట్రాప్స్ ఏర్పాటు చేశామని పోలీస్ వారి ముందట నేరం అంగీకరించడం జరిగిందని పోలీసులు తెలిపారు. వీరిలో బాడిసే సురేష్, తండ్రి: కన్నయ్య, మడకం సందీప్ తండ్రి: బుచ్చ, గట్టుపల్లి సంతోష్, తండ్రి: వెంకటి, కట్టం అర్జున్, తండ్రి: లేటు హడమ, మడకం రాము, తండ్రి: పుల్ల, బాడిసె రవి, తండ్రి: నాగేష్ మిలిషియా సభ్యులుగా ఉన్నారు. వీరి వద్ద నుండి జిలిటెన్ స్టిక్స్ 12, బ్యాటరీలు 6, డిటోనేటర్ 1, నలుపు ఎరుపు రంగు గల ఎలక్ట్రికల్ వైరు 10 మీటర్లు, విప్లవ సాహిత్యాలు 6 ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



**చట్టవ్యతిరేకమైన కార్యకలాపాల్లో పాల్గొన్న ఆరుగురు మిలిషియా సభ్యులు :- వాటి వివరాలోకెళితే...**

వెంకటాపురం మండలం బేదం గుట్ట అటవీ ప్రాంతంలో మల్లన్న దేవుడి దర్శనానికి వెళ్తున్న క్రమంలో మందుపాతర పేల్చి విఆర్‌కెపురం గ్రామానికి చెందిన డర్ర సునీత అనే మహిళ తీవ్రంగా గాయపడిన కేసులో ఈ సభ్యులు ఉన్నారు. అదే విధంగా వెంకటాపురం మండలంలోని సీతారాంపురం నుండి తడపాల వెళ్లే కాలిబాటలో మందు పాత్రలు అమర్చిన సంఘటనలు ఉన్నాయి. వెంకటాపురం మండలంలోని పాలెం ప్రాజెక్టు నుండి చెలిమెల వెళ్లే కాలిబాటలో మందు పాత్రలు అమర్చినట్లు సభ్యులు తెలిపారు. వెంకటాపురం మండలంలోని ముకునూరుపాలెం నుండి చెలిమెల వెళ్లే కాలిబాటలో మందు పాత్రలు అమర్చిన సంఘటనలు ఉన్నాయి. వీటితో పాటు చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దు అటవీ ప్రాంతంలో పలు రకాల మందుపాతరలు, బుబీ ట్రాప్స్, అమర్చిన సంఘటనలో వీరు నిందితులుగా ఉన్నారు. సిపిఐ మావోయిస్టు పార్టీకి సహకరించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎవరు వారికి సహకరించవద్దని పోలీసులు హెచ్చరించారు.






# ఇంఛార్జి అడిషనల్ కమిషనర్‌ను కలిసిన మినిస్టీరియల్ ఉద్యోగులు

పోచమ్మ మైదాన్, జూలై 03, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ ఇంఛార్జి అడిషనల్ కమిషనర్, సెక్రటరీగా బుధవారం బాధ్యతలు చేపట్టిన కాశీబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డిని మినిస్టీరియల్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ బాకం సంతోష్ కుమార్, రావుల ఆనంద్ కుమార్, ఉమా దేవేందర్, హబీబ్ పాషా, రామకృష్ణ, బండారు రవికుమార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు అయిత సుఖ, చీకటి గిరిబాబు, సునీల్, సందీప్, అనిల్ కుమార్, సూర్య నారాయణ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌ను కలిసిన అదనపు కమిషనర్

పోచమ్మ మైదాన్, జూలై 03, ప్రభాతవార్త



బల్దియా ఇన్‌ఛార్జీ అదనపు కమిషనర్, ఇంఛార్జి సెక్రటరీగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన కాశీబుగ్గ డిప్యూటీ కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి నగర మేయర్ గుండు సుధారాణిని ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ అదనపు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# పార్లీ శారోన్ సేవలు చిరస్మరణీయం

## వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

పోచమ్మ మైదాన్, జూలై 03, ప్రభాతవార్త




అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పదని వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ అన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలో బుధవారం డాక్టర్ పార్లీ శారోన్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్యశిబిరం, వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జన్న అహరోను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రక్తదానంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ పార్టీ శారోన్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్లు సురేష్ జోషి, కావటి కవిత, పాస్టర్ సుభాష్, డాక్టర్ మనోహర్, డాక్టర్ ఆశ, డాక్టర్ జయరాజు, దేశాయిపేట పట్టణ ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ కోఆర్డినేటర్ జన్ను కొర్నెలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశాయిపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.



# నేడు విద్యాసంస్థలకు బంద్ పిలుపు

*జనగామ టౌన్, జూలై 3 (ప్రభాతవార్త) :* ఎన్ఎస్‌యుఐ, ఎస్ఎఫ్ఐ, టీజీవీపీ అన్నివిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు (గురువారం) విద్యాసంస్థలకు బంద్ పిలుపునిచ్చినట్లు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్, తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలో నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, టీజీవీపీ రాష్ట్రనాయకులు పిట్టల సురేష్ బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నీట్ కౌన్సిలింగ్ జరిపే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, పేపర్ అమ్ముకోవడంపై కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం దారుణమన్నారు. లక్షలమంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర



ప్రభుత్వం ఆడుకుంటుందని, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షలపై నమ్మకం లేకుండా పోతుందన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, అమ్ముకోవడంపై సాక్ష్యాలు ఉన్నా నిజమని తెలినా ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను వెంటనే రద్దుచేసి తిరిగి నిర్వహించాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం ఎన్‌టీఏ సంస్థను వెంటనే రద్దుచేయాలని, నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. ఈనెల 4వ తేదీన బంద్‌కు అన్ని పక్షాలు కలిసి పిలుపు నివ్వామని, ఇందులో భాగంగా తెలంగాణలో కూడా అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్‌ను సక్సెస్ చేస్తామన్నారు. బంద్‌లో ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. కొత్తచట్టాలను తీసుకుని రావడం కాదని వాటిని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో లింగాలఘణపురం మండల అధ్యక్షులు ధీరజ్, జనగామ పట్టణ అధ్యక్షులు కార్తిక్ పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## డీఐఈవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిగా (డీఐఈవో)గా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను డీఐఈవో శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందచేశారు. కార్యక్రమంలో జి.బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కొత్తచట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన

*జనగామ టౌన్, జూలై 3 (ప్రభాతవార్త) :*



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థిని విద్యార్థులకు కొత్తచట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జనగామ ఎస్ఐ సృజన్ తెలిపారు. బుధవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ జూనియర్ కళాశాలలో ఎస్ఐ శ్వేతతో కలిసి ఎస్ఐ సృజన్ కొత్త చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ అవేర్‌నెస్‌పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కొత్త చట్టాలు, అలాగే రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాలపట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలి అని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. కానిస్టేబుళ్లు రామకృష్ణ, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు పదవీ విరమణ

*తరిగొప్పుల, జూలై 3 (ప్రభాతవార్త) :*



ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పనిసరి అని డీఈవో కె.రాము అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన వాంకార్ రాంచందర్ పదవీ విరమణ అభినందన సన్మాన సభకు ముఖ్యఅతిథిగా డీఈవో కె.రాము హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు రాంచందర్ విద్యార్థులకు అందించిన విద్యాసేవలను గుర్తుచేశారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావడానికి చాలా కృషి చేశారని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన రామ్‌చందర్ దంపతులకు సహచర ఉపాధ్యాయులు ఘనసత్కారం చేసి పదవీ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎఫ్ఏసీ హెచ్ఎం బానోతు రవీందర్, ఎంఈవో భగవాన్, అమర్నాథ్, జోసఫ్‌బేబి, విజయ, చిరంజీవులు, యూసుఫ్‌పాషా, లక్ష్మీనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీచేసిన డీసీపీ

*జనగామ టౌన్, జూలై 3 (ప్రభాతవార్త) :*



జనగామ పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ రాజమహేంద్రనాయక్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం నేరాలను నిరోధించడానికి పాత నేరస్తులు, అనుమానిత వ్యక్తులపై స్థానిక పోలీసులు నిశితంగా పర్యవేక్షించాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. అలాగే నేరాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని గతంలో నేరాలకు పాల్పడినవారిని ఈసందర్భంగా డీసీపీ హెచ్చరించారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ సీఐ రఘుపతిరెడ్డిని స్టేషన్‌లోని పలుకేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐలు సృజన్, భరత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కూరగాయల షెడ్‌లు ప్రారంభించిన ఎమ్మెల్యే

*పాలకుర్తి, జూలై 3 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి పట్టణ కేంద్రంలోని సంతలో మండల ప్రజలు ఇబ్బంది పడుతున్న తరుణంలో అవసరాల నిమిత్తం జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు జడ్పీటీసీ ఎస్ఎంజీ నిధుల మంజూరైన కూరగాయల షెడ్‌లను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి ఎంపీపీ, ఎంపీటీసీలు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు వార్డుసభ్యులు పాలకుర్తి పట్టణ ప్రజలు, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుకు ఆహ్వానం

*జనగామ టౌన్, జూలై 3 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యాశాఖ ఆదేశానుసారం 2024-25 విద్యాసంవత్సరానికి అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.నర్సయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ రెండు పోస్టులు, పొలిటికల్ సైన్స్‌కు ఒక పోస్టు, చరిత్ర కు ఒకపోస్టు ఖాళీగా ఉన్నాయని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత పీజీ కోర్సులలో 55శాతం మార్కులతో పాసై ఉండాలని, (ఎస్సీ, ఎస్టీలకు 50శాతం) నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఈనెల 6వ తేదీ (శనివారం) ఉదయం 11గంటలకు కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహింబడుతుందన్నారు. ఆసక్తిగ అభ్యర్థులు పై పోస్టులకు ఈనెల 5వ తేదీలోగా సాయంత్రం 4గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలియచేశారు. పూర్తి వివరాలకు 9866785611 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* దేవరుప్పుల మండలకేంద్రంలోని కామారెడ్డి గూడెం గ్రామంలోని అక్షర గార్డెన్స్‌లో బుధవారం మండలంలోని 12మంది ఎంపీటీసీలు ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా మండల ప్రాదేశిక సభ్యులకు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణం నిలిపివేసిన తహసీల్దార్

*రఘునాథపల్లి, జూలై 3 (ప్రభాతవార్త) :* మండలకేంద్రంలోని హన్మకొండ-హైదరాబాద్ జాతీయ రహదారిని ఆనుకొని అక్షయ హోటల్ ఎదురుగా ఓ రియల్టర్ తన వ్యవసాయ స్థలంలో అక్రమ నిర్మాణం చేపడుతున్నారన్న సమాచారం తహసీల్దార్‌కు తెలియడంతో బుధవారం, తహసీల్దార్ పురం యుగేంధర్ తన రెవెన్యూ



సిబ్బందితో కలిసి ఎలాంటి గ్రామపంచాయతీ పర్మిషన్ కానీ, నాలా కన్వర్షన్ కానీ లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్న స్థలాన్ని పరిశీలించారు. అక్కడ చేపడుతున్న నిర్మాణానికి అనుమతి లేదని తెలుపడంతో వెంటనే అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని తహసీల్దార్ ఆదేశించారు. అన్ని అనుమతులు తీసుకున్న తరువాతనే నిర్మాణాలు మొదలుపెట్టాలని హెచ్చరించారు. తనిఖీలో ఆర్ఐ బలరాం, గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బడి పొలంలో ఉందా..! పొలం బడిలో ఉందా...!

**-పాఠశాల గ్రౌండ్‌ను చూసి విస్తుపోయిన జిల్లా కలెక్టర్**

**-వారం మళ్లీ వస్తా అంటూ అధికారులకు హెచ్చరిక**

**-ఉప్పరపల్లి పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**

చెన్నారావుపేట, జూలై 3, ప్రభాతవార్త

విద్యార్థులకు ఆహ్లాదకరంగా ఉండాల్సిన పాఠశాల గ్రౌండ్ వర్షపు నీటితో బురదమయంగా మారడంతో ఆశ్చర్యపోయిన జిల్లా కలెక్టర్ బడి పొలంలో ఉందా...! పొలం బడిలో ఉందా...! అంటూ అధికారులకు చురకలు అంటించిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి పాఠశాలలో నెలకొంది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అధ్వన్నంగా ఉందంటూ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలంటూ ఇటీవల గ్రామానికి చెందిన పలువురు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన కలెక్టర్



ఉదయం గ్రామానికి చేరుకొని ప్రభుత్వం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయో విద్యార్థుల నుండి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలోని ప్రాథమిక పాఠ శాలకు చేరుకున్నారు. లోపలికి రాగానే గ్రౌండంతా బురదమయంగా చిందర వందరగా ఉండటంతో పాఠశాల ఇలా ఉందంటూ అధికారులను ప్రశ్నించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. గదుల నిర్మాణాలు పూర్తికాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. గదులు ఇలా ఉంటే విద్యార్థుల సంక్షేమం ఎలా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాంటిది సంబంధిత అధికారులు ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారన్నారు. పాఠశాలలను ఆదర్శంగా నిలుపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అసంపూర్తి పనులు పాఠశాల నిర్వాహణపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని వాసంతి, మండల ఇంచార్జి ఎంఇవో రత్నమాల, ఇంచార్జి ఎంపిడివో దయాకర్‌లకు సూచించారు. అలాగే రోజువారి మధ్యాహ్న భోజనం ఎలా అందిస్తున్నారో విద్యార్థులతో మాట్లాడారు. నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా గదులు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. దీనిపై స్థానిక అధికారులు పర్యవేక్షణ చేసి వారం రోజుల్లో పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో మరోసారి తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. కాగా తాము ఇచ్చిన ఫిర్యాదుతో జిల్లా కలెక్టర్ పాఠశాలకు రావడం పట్ల కలాం ఫౌండేషన్ బాధ్యులు బాషామియా, కార్యదర్శి వరికి మధూకర్, అశోక్, రాజులు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**-ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్**

నర్సంపేట, జూలై 3 ప్రభాతవార్త

నేడు జరిగే జాతీయస్థాయి విద్యాసంస్థల బంద్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఓంకార్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్ పాల్గొని మాట్లాడుతూ జూన్ 4 విడుదలైన నీట్ యూజీ 2024 ఫలితాలు తప్పులతడకగా ఉన్నాయి. 67మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ప్రకటించింది. దీనిలో 8మంది విద్యార్థులు ఒకే సెంటర్‌కు చెందిన వాళ్ళు ఉండడం గమనార్హం. అదేవిధంగా పరీక్షలో కొంతమంది




విద్యార్థులు 718,719 మార్కులు సాధించారు. నీట్ పరీక్షలో ప్రతి సరైన సమాధానికి నాలుగు మార్కులు, అదేవిధంగా తప్పుడు సమాధానికి ఒక నెగెటివ్ మార్కింగ్ ఉంటుందన్నారు. 720 పూర్తి మార్కులు సాధించిన విద్యార్థులు 68 మంది ఉన్నప్పుడు దాని తర్వాత వచ్చే ర్యాంకుల విద్యార్థులు వారి పూర్తి స్కోరు ఒక ప్రశ్నకు సమాధానం అసలే ఇవ్వకపోతే 716 మార్కులు సాధించి ఉండాలి. లేదా ఒక ప్రశ్నకు తప్పుడు సమాధానం ఇస్తే 715 మార్కులు వచ్చి ఉండాలి. కానీ తర్వాతి ర్యాంకులలో వచ్చిన విద్యార్థులు 719, 718 మార్కులు సాధించారని ఎన్‌టిఏ ప్రకటించిన ఫలితాలల్లో వెల్లడవుతుంది. అంటే మార్కుల ప్రకటనలో ఎన్‌టిఏ డొల్లతనాన్ని తెలియజేస్తున్నదని అన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్కులను కలిపామని అందుకే 719,718 మార్కులు కూడా రావచ్చు అని ఎన్‌టిఏ ప్రకటించింది. కానీ దేని ఆధారంగా ఏ మెథడ్స్‌ను ఉపయోగించి గ్రేస్ మార్కులు ఇచ్చారో స్పష్టత లేదన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు నేడు ఒకే సెంటర్ నుండి 68 మంది టాపర్లు ఎందుకు ఉన్నారన్నారు. పాట్నా, గుజరాత్ ఇంకా అనేక ప్రాంతాల్లో పేపర్ లీక్ అయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురువుతున్నారన్నారు. ఎన్‌టిఏ నిర్వహించిన అన్ని పరీక్షలు ఇలాగే ఉంటున్నాయన్నారు. గత సంవత్సరం సీయుఈటి పీ.జీ ప్రవేశాల ప్రక్రియలో కూడా ఎన్‌టిఏ ఇలానే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందన్నారు. నేడు జరిగే జాతీయ బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి మర్త నాగరాజు, డివిజన్ కమిటీ సభ్యులు రాకేష్, సాంబారి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం

**-భూముల పరిశీలనలో జిల్లా కలెక్టర్**

చెన్నారావుపేట, జూలై 3, ప్రభాతవార్త

పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికి న్యాయం చేస్తామని ఇందుకు ప్రక్రియ ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ సత్యశారదదేవి అన్నారు. మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీ తిమ్మరాయినిపహాడ్ గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 70లో పంట భూముల్లో రైతులు సాగు చేస్తున్నారు. ఇట్టి భూములు ధరణి వెబ్‌సైట్‌లో కనిపించకపోయినా పట్టాదారు పాసు పుస్తకాలు రాకుండా పోయాయి. దీంతో ఈ ప్రాంత రైతులు ఇటీవలే జిల్లా కలెక్టర్‌కు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మాధవనగర్ కాలనికి చేరుకున్నారు. స్థానిక రైతులతో మాట్లాడి వారి దగ్గర ఉన్నటువంటి పత్రాలను పరిశీలించారు. కాగా అక్కడే ఉన్నటువంటి కాంగ్రెస్ మండల పార్టీ



అధ్యక్షుడు భుక్యా గోపాల్‌నాయక్, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, రూపిక శ్రావణ్‌కుమార్‌తో పాటు మరికొంత మంది కాంగ్రెస్ నాయకులు ఈ భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. నాడు 1970లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో ఇక్కడి రైతులందరికి భూములు ఇచ్చి పట్టా పాస్‌బుక్కులు, బావులు తవ్వేందుకు అనుమతులు ఇచ్చిందన్నారు. అలాంటిది గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చాలా మంది రైతులకు అన్యాయం జరిగిందని వారు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్య తమ దృష్టికి వచ్చిందని వీటిపై పక్షం రోజుల్లో సర్వే చేయిస్తామన్నారు. సర్వే వేగవంతం చేసి రైతులందరికి ఆర్‌వోఆర్ పట్టాలు వచ్చేలా చూస్తామని వాటి ద్వారా రైతులకు ప్రభుత్వం నుండి రైతు బరోసా లభిస్తుందన్నారు.

**-ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి....**

కాగా ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్, ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ ఫణికుమార్‌లకు సూచించారు. అంతకుముందు కలెక్టర్ స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. సిబ్బందితో పనితీరు పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ వారిని ప్రోత్సహిస్తూ జిల్లాలో ఆదర్శంగా నిలువాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ స్వామి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విస్తృతంగా పర్యటన

నెక్కొండ, జూలై 3, ప్రభాతవార్త




జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ కె. వెంకటరమణ బుధవారం తోపనపల్లి, నెద్ద కొరుపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు విస్తృతంగా పర్యటించి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు అందించవలసిన సేవలు గురించి తెలుపుతూ వర్షాకాలంలో సాధారణంగా అంటివ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా రక్త విరోచనాలు నీళ్ల విరోచనాలు హెపటైటిస్ బి మొదలగు వ్యాధుల వ్యాపించే ప్రమాదం ఉన్నది కాబట్టి ఇంటింటి సర్వే చేసి జరగస్తులను ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలని కోరారు. గర్భిణీ స్త్రీలకు అందించవలసిన సేవలను క్రమము తప్పకుండా అందించాలని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీని ప్రభుత్వ దవాఖానాలో ప్రసవించేటట్లు ప్రోత్సహించాలని కోరారు. 30 సంవత్సరాల పైబడిన వారందరికి పరీక్షలు చేసి వారికి హైపర్ టెన్షన్ మధుమేహము క్యాన్సర్ మరియు మెదడుకు సంబంధించిన ఎలాంటి రోగాలు ఉన్నా కూడా వైద్యాధికారులచే పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. ఎవరైనా సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తమ విధులను సమయ భావం పాటించకుంటే వారిపైన తగు చర్యలు ఉంటాయని వారిపై అధికారుల సమక్షంలో చర్యలు తీసకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డా. రహేలా తన్వీర్, డా. సుమన్ మరియు సూపర్వైజర్ యాకస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి మారినా కార్యాలయ బోర్డుపై మారని పేరు

నల్లబెల్లి, జూలై 3 ప్రభాతవార్త

ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందిన మహబూబాబాద్ ఎంపి పోరిక బలరామ్‌నాయక్ పేరు ఉండాల్సిన కార్యాలయ బోర్డుపై తాజా మాజీ ఎంపి మాలోతు కవిత పేరు ఉండటం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటన నల్లబెల్లి ఎంపిడివో కార్యాలయ సూచిక బోర్డుపై కనిపిస్తుంది. గత నెల రోజుల క్రితం పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడి కొత్త ఎంపిల పేర్లు వచ్చినప్పటికి మండల అభివృద్ధి కార్యాలయంలోని సూచికా బోర్డుపై నూతన ఎంపి పేరు పెట్టకపోవడంపై ఆంతర్య మేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనప్పటికి అభివృద్ధి కార్యాలయంలో సూచికా బోర్డు తప్పుల తడుక లేకుండా ఎప్పటికప్పుడు ప్రస్తుతం ఉన్న ప్రజాప్రతినిదుల పేర్లను మార్చాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమా లేకా కావాలనే మాజీ ఎంపి పేరునే ఉంచారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



# నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

## పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి



*భూపాలపల్లి, జూలై03, ప్రభాతవార్త*

నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జీచే విచారణ జరిపించాలని, నీట్ పరీక్షను తిరిగి నిర్వహించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యునైటెడ్ స్టూడెంట్స్ యాక్షన్ కమిటీ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ నీట్ విద్యార్థుల పట్ల దేశ ప్రధాని నరేంద్రమోడి అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా కేజీ టు పీజీ విద్యా సంస్థల బంద్‌కు పిలుపు ఇచ్చినందున విజయవంతం చేయాలని కోరారు. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను అందకారం చేస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించకుండా కౌన్సిలింగ్‌కు పిలవటాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. విద్యా సంస్థల బంద్‌కు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈసమావేశంలో నాయకులు నేరేళ్ల జోసఫ్, మట్టెవాడ సురేష్, కూనురి భగత్, చిట్యాల అఖిల్, మాతంగి దిలిప్, ఆకుదారి సరోవరం, వినోద్, తిలక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేటీకరణకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం

*భూపాలపల్లి, జూలై03, ప్రభాతవార్త*



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం వేయడాన్ని విరమించుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ ఆద్వర్యంలో బుధవారం జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కేంద్ర, రాష్ట్రాల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. టీబీజీకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బొగ్గు గనుల ప్రవేటీకరణ, బ్లాకుల వేలం నిలిపి వేయాలని కోరుతూ చేపట్టిన ధర్నాకు పెద్ద ఎత్తున కార్యకర్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య మాట్లాడుతూ మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 60 బొగ్గు బ్లాకులను ప్రవేటీకరణ చేసి ప్రవేట్ సంస్థలకు అప్పగించటం కోసం కుట్ర చేసి వేలం పాట నిర్వహించిందన్నారు. గనుల ప్రవేటీకరణ మూలంగా అనేక మంది ఉద్యోగాలు కోల్పోవటం జరుగుతుందని, ఉత్తర తెలంగాణలోని ఏకైక భారీ పరిశ్రమ అయిన సింగరేణికి తెలంగాణలోని బ్లాకులను కేటాయించాలన్నారు. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు నల్లబెల్లి సదానందం, కేంద్ర కమిటీ నాయకులు రత్నం అవినాష్, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, అన్నాడి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూలై 10న కార్మికుల కోర్కేల దినాన్ని పాటించాలి

*భూపాలపల్లి, జూలై03, ప్రభాతవార్త*

జూలై 10న కార్మికుల కోర్కేల దినాన్ని పాటించాలని సీఐటియు జిల్లా జాయింట్ సెక్రటరీ ఆకుదారి రమేష్ కోరారు. పట్టణంలోని శ్రామిక భవనంలో బుధవారం కరపత్రంను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన అనంతరం సంస్కరణలు, ప్రవేటీకరణ విధానాలను వేగవంతం చేసిందని ఆరోపించారు. ఎన్నికల ఫలితాలు వెలువడగానే నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తామని బీజేపీ ప్రకటించిందని, అదే విధంగా దేశంలోని బొగ్గు బ్లాకులను వేలం పాటలను నిర్వహించిందని అన్నారు. కార్పోరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకోవటానికి వారికి లాభాలను కట్టబెట్టేందుకు ఇటువంటి ప్రవేటీకరణ విధానాలను అమలు చేస్తుందని అన్నారు. బొగ్గు బ్లాకుల వేలంను నిలుపుదల చేయటంతో పాటు తెలంగాణలోని సింగరేణికి అట్టి బ్లాకులను కేటాయించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న కోర్కేల దినం సందర్భంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టినందున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, మేకల మహేందర్, మునుకుంట్ల రాజేందర్, నూనేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నాన్ టీచింగ్ పోస్టుల మెరీట్ లిస్టును ప్రకటించాలి

### -ఏఐటియుసీ జిల్లా ప్రధానకార్యదర్శి క్యాతరాజు సతీష్

*భూపాలపల్లి రూరల్, జూలై 3, ప్రభాతవార్త*



జిల్లా విద్యాశాఖ అధికారి గత నెల 16వ తేదీన కస్తూరిభా, ఆదర్శ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. దానికి సంబంధించి అనేకమంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కానీ మెరిట్ లిస్ట్ ప్రకటించకుండానే ఉద్యోగుల భర్తీ జరగడం వెనుక ఉన్న రహస్యం ఏంటిదని ఏఐటియుసీ జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్ ప్రశ్నించారు. స్థానిక కొమురయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. అనేకమంది నిరుద్యోగులు ఈపోస్టుల కోసం ఎదరుచూస్తున్న సమయంలో ఎలాంటి ప్రకటన లేకుండానే గత డీఈఓ ఆర్డర్ ఖాపీలు ఇచ్చి కొంతమందిని నియమించారని, అర్హత లేని వ్యక్తులకు సంబంధిత పోస్టులు ఇచ్చారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మెరిట్ లిస్ట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఏఐటియుసీ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## సెంట్రల్ లైటింగ్‌కు మరమ్మతులు

### 'వార్త' కథనానికి స్పందన

*భూపాలపల్లి రూరల్, జూలై 3, ప్రభాతవార్త*





జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మున్సిపాలిటీ అధికారులు మంగళవారం 'వార్త' దినపత్రికలో వచ్చిన 'పేరుకే సెంట్రల్ లైటింగ్' వార్త కథనానికి మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. మున్సిపాలిటీ అధికారులు సెంట్రల్ లైటింగ్ సిస్టంకు మున్సిపాలిటీ ఎలక్ట్రీషియన్‌లను పిలిపించి బుధవారం ఉదయం మరమ్మతులు చేపించారు. దీంతో బుధవారం సాయంత్రం ప్రధాన రహదారి వెంట సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పలువురు వ్యాపారస్థులు 'వార్త' దినపత్రికకు ధన్యవాదాలు తెలిపారు.

జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## నేడు జీఎం కార్యాలయం ముందు ధర్నా

*భూపాలపల్లి, జూలై03, ప్రభాతవార్త*

కేంద్రంలోని బొగ్గు బ్లాకులను వేలం వేయటాన్ని నిరసిస్తూ ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో గురువారం భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య వెల్లడించారు. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ధర్నాకు ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## దళిత ఎస్సైకి ప్రభుత్వం అండగా నిలవాలి

### -మాలమహానాడు ఉమ్మడి జిల్లా నాయకులు పసుల రాకేష్

*రేగొండ, జూలై 3, ప్రభాతవార్త*



పై అధికారుల ఒత్తిడికి తట్టుకోలేక ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన దళిత ఎస్సైకి ప్రభుత్వం అండగా నిలవాలని మాల మహానాడు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పసుల రాకేష్ అన్నారు. బుధవారం గోరికొత్తపల్లి మండలకేంద్రంలో దళిత ఎస్సైపై ఉన్నతాధికారుల వేధింపులను నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా పసుల రాకేష్ మాట్లాడుతూ..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వరావుపేటలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాసును మానసికంగా వేధించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా చేసిన సిఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుల్‌ల మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ గత ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరం అని అన్నారు. ఐదు నెలల కిందనే బదిలీ మీద వచ్చిన దళిత ఎస్సై శ్రీనివాస్ రెడ్డి అగ్రకుల అహంకారంతో నాలుగుసార్లు అకారణంగా మెమో జారీ చేసి కుల వివక్షకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్‌కు మెరుగైన వైద్యం అందించి, శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు.

## స్వామివారి ఆదాయం రూ.21,44,464

*కాళేశ్వరం, జూలై 3, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క హుండీలను బుధవారం ఆలయ ఈఓ మారుతి ఆధ్వర్యంలో లెక్కించడం జరిగింది. లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా పి ప్రసాద్ హాజరై హుండీలు లెక్కించగా మొత్తం మూడు నెలల ఏడు రోజులు స్వామివారి ఆదాయం రూ.21,44,464/- వచ్చినట్లు ఈఓ మారుతి తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి ట్రస్ట్ సభ్యులు, ఎంపిటీసీ రేవెళ్లి మమత-నాగరాజు, సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్, యూనియన్ సిబ్బది, పోలీసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందాలి

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,జూలై3,ప్రభాతవార్త

ప్రజలకు సేవ చేసే వారికి పదవులు అవసరం లేదని నాయకులకు సేవ చేసే గుణం ఉంటే సరిపోతుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి, ఎంపిటిసి, జెడ్పిటిసిలు ఐదు సంవత్సరాల పదవికాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆదుకునే గుణం ఉండాలని అది నాయకుని లక్ష్యం అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేవారిని మరిచిపోరని చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. గత ప్రభుత్వం ఆదాయ వనరులు ఉన్నా వాటిని సరైన రీతిలో




వినియోగించుకోక పోవడం వలన ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామాలను అభివృద్ధి చేయలేకపోయారన్నారు. అసంతృప్తిగా ఐదు సంవత్సరాల కాలాన్ని గడిపారన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ఎస్ఆర్ఎస్పి కాలువల ద్వారా రైతులకు నీరందించడం తప్పా వేరే శాఖల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు సమపాలనలో న్యాయం జరిగే విధంగా పరిపాలన కొనసాగుతుందన్నారు. ఆగస్టు 15వరకు ఏకకాలంలో రూ. 2లక్షల రైతు రుణమాఫి చేస్తామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతు సంక్షేమమే ద్యేయంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మండలంలోని ఎంపిటిసిలు, ఇంచార్జ్ ఎంపిడివో రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,జూలై3,ప్రభాతవార్త




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం సొసైటి అధ్యక్షుడు మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి జిల్లా జెడ్పి చైర్మన్ ఆంగోతు బిందుతో కలసి హాజరై మాట్లాడుతూ రైతుబంధు పథకం అమలుపై రైతులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. సన్నకారు, మద్యతరగతి రైతులు ఐదు నుండి పది ఏకరాల్లోపు వ్యవసాయం సాగుచేసే రైతులను గుర్తించి రైతుబంధు ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. రైతులు ఇచ్చే సలహాలు సూచనలు ప్రభుత్వానికి తెలియజేస్తానన్నారు. గిరిజన, గిరిజనేతరులకు కూడా పట్టాలు ఇచ్చే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. రైతుబంధు పథకంపై 10ఏకరాల్లోపు రైతులకు రైతుబంధు పథకం వర్తింపజేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం జగ్గుతండా గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. బాలుర హైస్కూల్లో నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులో ఉన్న రోగులను మాట్లాడి వైద్యసదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధికారి వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి తహశీల్దారు రవికుమార్, ఎంపిడవో శ్రీనివాసరావు, సొసైటి డైరెక్టర్‌లు భాస్కర్, శ్రీను, మల్లయ్య, నాగమని, శ్రీనివాస్, శైలజ, కుమారి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుడిసెలను క్రమబద్ధీకరించాలి

కురవి,జూలై3,ప్రభాతవార్త

పేదలు నిర్మించుకున్న గుడిసెలను క్రమబద్దీకరించి ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం గుడిసెవాసులతో మాట్లాడుతూ గత సంవత్సరం పేదలు తిర్మలాపురం రెవెన్యూ శివారు అసైన్డ్ భూమిలో వేసుకున్న ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం క్రమబద్దీకరించి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కళ్యాణలక్ష్మి, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇతర హామిలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, వెంకన్న, కృష్ణ, వీరన్న, మధు, మల్లమ్మ, జానకి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రైతు జనరల్ బాడి సమావేశంలో సొంతపార్టీపైనే సూచనలు, విమర్శలు

బయ్యారం,జూలై3,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని సహకారం సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ జిల్లా జెడ్పిచైర్‌పర్సన్ ఆంగోతు బిందులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు పొలబోయిన వెంకటేశ్వర్లు, ఉప్పలపాడు గ్రామ సొసైటి డైరెక్టర్ కేతమల్లు మాట్లాడుతూ రైతుబంధు పథకంపై సలహాలు సూచనలు చేయకుండా మండలంలోని సీతారామ ప్రాజెక్టు లింకు కెనాల్‌ను బయ్యారం చెరువుకు కలిపి మండలంలోని పలు చిన్న చెరువుల గుండా తులారం ప్రాజెక్టు అభివృద్ధి కాలువలు వచ్చే విధంగా నాయకులు కృషిచేయాలని, ఏజెన్సీ మండలంలో రైతులకు రెండు పంటలకు నీరందేవిధంగా ఉండాలని, జూన్ మాసంలోనే రైతుబందు ఒకేసారి రూ. 15ఇవ్వాలన్నారు. మిర్చికి పురుగుమందు, ఎరువుల మందుల ధరలు విపరీతంగా పెరిగాయని రైతుబంధు డబ్బులు ఏమాత్రం సరిపోవట్లేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు చేస్తూనే మా సూచనలు చేస్తున్నామని పెర్కొన్నారు. ఎమ్మెల్యే ఎదుట పరోక్ష విమర్శలు, సూచనలు చేయడంతో రైతులు అవాక్కయారు. అక్కడే స్టేజిపై ఉన్న మూల మధుకర్‌రెడ్డి వారిని వారించి ఇది సందర్భం కాదని నీటి సమస్యపై మరోరోజు కార్యక్రమం నిర్వహిస్తామని రైతుబందుపై మాత్రమే మాట్లాడాలని హెచ్చరించారు. దీంతో అక్కడకు వచ్చిన రైతులు కాంగ్రెస్ పార్టీలోనే రెండు వర్గాల నాయకులు భిన్న వాదనలు వినిపించడం ఏమిటని రైతులు చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు, డిసిసి అధికారి వెంకటేశ్వరరావు, మండల రైతులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

మహబూబాబాద్ రూరల్,జూలై3,ప్రభాతవార్త



బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మందుల శ్రీరాములు అన్నారు. బుధవారం మండలంలోని పర్వతగిరి కాంప్లెక్స్ పరిధిలో కేవులతండా, జంగిలిగొండ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా విఈఆర్ రిజిస్టర్ పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు సామర్థ్యాలు పెంపొందించడంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్‌స్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## పంట మార్పిడితోనే అధిక లాభాలు

**-జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియన్న**

మరిపెడ,జూలై3,ప్రభాతవార్త



ప్రతి సంవత్సరం రైతులు తమ పొలాల్లో పంటమార్పిడి చేయడం వలన అధిక దిగుబడి వస్తుందని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియన్న అన్నారు. బుధవారం మండలంలోని రాంపురం గ్రామంలో పంటమార్పిడి చేసిన మహిళ రైతు ఉప్పలమ్మ, నారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ పంటలు సాగుచేయడం వలన రైతులకు తక్కువ కాలంలో ఎక్కువ లాభం వస్తుందన్నారు. ఒక ఎకరాకు డ్రిప్ సబ్సిడి 19,700 ప్రభుత్వం నుండి వస్తుందన్నారు. అదేవిదంగా అంతరపంటలు వేసుకోవడానికి ఎకరాకు రూ. 4200చొప్పున నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అయిల్ఫెట్ అధికారి పూర్ణచందర్, ప్రసాద్‌బాబు, ఎల్లయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

మరిపెడ,జూలై3,ప్రభాతవార్త



దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని యుఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు విద్యార్థులను కోరారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని పలు విద్యాలయాల్లో ఆయన మాట్లాడుతూ నేడు గురువారం రాష్ట్రవ్యాప్తంగా కేజి టు పిజి వరకు విద్యాసంస్థలను స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నామన్నారు. కేంద్రం నీట్ పరీక్షలు నిర్వహించడంలో విఫలమైందన్నారు. ఒక్కో పేపర్‌కు రూ.లక్ష చొప్పున పేపర్ లీకేజి చేసి 24లక్షల మంది నిరుద్యోగులతో ఎన్‌టిఏ ఏజెన్సీలు చెలగాటం ఆడుతున్నారన్నారు. నైతిక బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పదవికి ప్రదీప్ కుమార్ జోస్ రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి సంఘాల నాయకులతో భారీఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. శ్రీనిధి, స్వప్న, రమ్య, ఉమారాణి, యువరాజ్, సుమన్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిభిరం

కురవి,జూలై3,ప్రభాతవార్త

మండలంలోని సుధనపల్లి శివారు బిబి నాయక్ తండాలో బుధవారం తండావాసులకు రాజు శ్రీ రాజరాజేశ్వరి హెర్బల్ వారి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు పలు రకాల వైద్యచికిత్సలు చేసి మందులను పంపిణీ చేశారు. వర్షాకాలంలో వ్యాప్తిచెందే సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సువర్ణప్రశాంత్, బొడ శ్రీనునాయక్, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజాసేవయే కర్తవ్యంగా భావించాం : ఎంపిపి

**ఎంపిటీసిల ఆత్మీయ వీడ్కోలు సమావేశం**

నెల్లికుదురు, జూలై 03, (ప్రభాతవార్త)



గడిచిన ఏదేండ్లలో ప్రజాసేవయే లక్ష్యంగా భావించి పనిచేశామని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ అన్నారు.ఎంపిటీసిల పదవికాలం ముగియడంతో స్థానిక ఎంపిడిఓ బాలరాజు అధ్యక్షతన ఎంపిటీసిల పదవి వీడ్కోలు సమావేశాన్ని బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఎంపిటీసిలు మాట్లాడుతూ....తాము ప్రజాసేవ చేయాలనే తలంపుతో ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి గ్రామాల్లో ప్రజల ఓట్లతో ఎంపిటీసిలుగా గెలిశామనే మనశాంతి తప్ప,తమకోసం ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు గ్రామాల్లో ఏలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోయాం మనే బాధమాత్రం మిగిలిందన్నారు.డబ్బులు పోయినా బాధలేదు కానీ ప్రజలకోసం అభివృద్ధి పనులు చేయలేని స్థితిలో ఎంపిటీసిలుగా మనుగడ సాగించామన్నారు.కనీసం సర్పంచ్‌కు ఉన్న గౌరవం ఎంపిటీసిలకు ప్రభుత్వం ఇవ్వకపోవడం బాదాకరమన్నారు.గత 6నెలలుగా చేసిన పనులకు బిల్లులు రాలేదని,ఎంపిటీసిగా పదవి వేస్తని,చెప్పుకుంటే సిగ్గుచేటని,ఎంపిటీసిలు అంటే ఉత్సవ విగ్రహాలు మాత్రంగానే ప్రభుత్వం నిదులు,విదులు లేకుండా కేవలం జెండావందనం నాడు కొబ్బరికాయ కొట్టడానికి,మీటింగ్ అయితే టీ బిస్కెట్లు తినడానికి మాత్రమే పరిమితం చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లోనైనా ఎంపిటీసిలకు నిధులు,విదులతోపాటు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక స్థానం కల్పించాలని, ఎమ్మెల్యే,ఎంపిలకు పదవిలేకున్నా పిన్షన్ వచ్చినట్లుగానే పదవినుండి దిగిపోయిన ప్రజాప్రతినిదులైన ఎంపిటీసిలు, సర్పంచ్‌లు పిన్షన్ సౌకర్యం కల్పించాలని వాపోయ్యారు.

అనంతరం సమావేశంలో ఎంపిటీసి లకు శాలువాలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ కోడిచింతల రాజు,ఎంపిఓ పార్థసారధి, ఎర్రబెల్లిగూడెం పిఎసిఎస్ చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు, వివిద గ్రామాల ఎంపిటీసిలు బత్తిని అనీల్‌గౌడ్, పెరుమాండ్ల గుట్టయ్య, వెన్నాకుల వాణిశ్రీనివాస్,కదిరే జగన్, వేశాల క్రిష్ణయ్య, మదన్‌లాల్,ఆదూరి సుభాషిణి, దూడమ్మ, షహనాజ్, శోభారాణి, సుమలత, గోవర్ధన్,అమ్మానిలతో పాటు వివిద శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిద పార్టీల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



## అధికార యంత్రాంగం ప్రజలకోసం పనిచేయాలి : ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్

నర్సింహులపేట, జూలై 3, (ప్రభాతవార్త)



అధికార యంత్రాంగం నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్‌డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి టేకుల సుశీల అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6హామీల అమలుకోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహార్నిశలు కృషి చేస్తున్నారన్నారు.ఆగష్టు 15లోపు రైతులకు రూ2లక్షల రుణమాఫీ,రైతు భరోసా పథకంతో రైతులకు పంటల పెట్టుబడి అమలు చేయనున్నారన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అధికారులే ముఖ్యమన్నారు.ఈ క్రమంలో గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఉన్న సమస్యలనుగుర్తించి వాటిని అమలు చేసేందుకు ఏలాంటి నిర్లక్షం చేయకుండా విదులను నిర్వహించాలని సూచించారు.

## పత్తిపంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

నర్సింహులపేట, జూలై 3, (ప్రభాతవార్త)

పత్తిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి రైతులు అధిక దిగుబడి మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని అక్కిరాల రెవిన్యు పరిధిలో పత్తిపంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పత్తిలో రసంపీల్చే పురుగులు గమనించడం జరిగిందన్నారు.వీటి నివారణకు పలు సూచనలు,సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో రైతులు అల్వాల నవీన్,బొద్య,నేతావత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నర్సింహులపేట, జూలై 3, (ప్రభాతవార్త)



శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా బొమ్మగాని సురేష్,ఉపాధ్యక్షులుగా వెన్నం రాజు,కార్యదర్శిగా మదు,కోశాధికారిగా రేఖ కిషోర్,సహాయ కార్యదర్శిగా ముత్యాల సంతోష్,గౌరవ అధ్యక్షులుగా కొండబత్తిని రమేష్,గౌరవ సలహాదారులుగా సమ్మెట రమేష్,బత్తుల రమేష్,అందం రామకృష్ణ,ఎండి అంజత్‌లతోపాటు పలువురు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి

దంతాలపల్లి,జూలై 3, (ప్రభాతవార్త)



నాటిన ప్రతి మొక్కను బాద్యతగా సంరక్షించు కోవాలని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు. బుధవారం వనమహోత్సవం కార్యక్రమంలో బాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆర్టిసి భస్టాండ్‌లో మొక్కలను నాటి నీటిని పోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజాపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గ్రామాలు పచ్చగా ఉండాలనే ఉద్దేశ్యంతో మొక్కలను నాటే ఈకార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రావు,ఎంపిడిఓ వివేక్‌రామ్,ఎంపిఓ అప్సర్‌పాష,డిఈ అరుణ్ కుమార్,ఎచ్ఎం వేణుమాదవ్‌రెడ్డి,డిపో మేనేజర్ పద్మావతి, మండల కాంగ్రెస్ అద్యక్షులు బట్టు నాయక్,పిఏసిఎస్ చైర్మెన్ సంపెట రాము, నాయకులు కొమ్మినేని రవీందర్, సాదు లింగారెడ్డి, బాలాజీ ,నెమ్మది యాకయ్య, సతీష్,గిర్వాణిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

దంతాలపల్లి,జూలై 3, (ప్రభాతవార్త)

మండలంలోని వేములపల్లి,రేపోణి గ్రామాల్లో 33/11కెవి పరిధిలో విద్యుత్ లైన్‌కింద ఉన్నటువంటి చెట్ల కొమ్మలు తొలగించడంకోసం ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని,విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ మంగళపల్లి ప్రవీణ్ ఓ ప్రకటనలో తెలిపారు.

# తొర్రూరు వార్త

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్‌రూరల్,జూలై3,(ప్రభాతవార్త)

జిల్లా ప్రభుత్వ జిల్లాపరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాద్యాయులు 2024విద్యా సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కొరకు ఆన్‌లైన్‌లో నేషనల్‌అవార్డ్స్ టీచర్స్. ఎడుకేషన్.గో.ఇన్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

బయ్యారం,జూలై3,(ప్రభాతవార్త)



రాష్ట్రవ్యాప్తంగా నేడు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిన ఎన్‌టిఏ ఏజెన్సీ చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషి వెంటనే రాజీనామ చేయాలన్నారు. పేపర్ లీకేజికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. ఈ సందర్భంగా నేడు జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, మహేందర్, ప్రకాష్, మహేష్, తరుణ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీలో చేరడానికి అడ్మిషన్లు స్వీకరణ

తొర్రూరు, జూలై 3, (ప్రభాతవార్త)

మహాత్మ జ్యోతిరావుపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో 2024..25 విద్యా సంవత్సరానికిగాను అడ్మిషన్లను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ...తొర్రూరు మండలం నాంచారి మడూరు సమీపంలోని పాత నవోదయ పాఠశాలలో కొనసాగుతున్న పాలకుర్తి ఎంజెపి డిగ్రీ కళాశాలలో ఖాలీగా ఉన్న ప్రథమ సంవత్సరం సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 08వరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ,బికం,బిఎస్సీ ( బిజెడ్‌సీ,బిటిబిసిఎస్)బిఎస్సీ (ఎంపిసి,ఎంపిసి,ఎంఎస్‌టిసిఎస్) కోర్సుల్లో విద్యాభోదన అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ గ్రూపుల్లో చేరాలనుకునే విద్యార్థులు సమాచారం కోసం 9989418015,9652813441లను సంప్రదించవచ్చునన్నారు.

## నేడు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

నెక్కొండ, జూలై 3, (ప్రభాతవార్త)

నేడు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి అని ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ అన్నారు.బుధవారం ఆయన నెక్కొండ మండలంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నెట్,నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని,నెక్కొండ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని అన్నారు.పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలు ఆపాలని ఎస్ఎఫ్ఐ సెంట్రల్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బల్దియా వాహనాల బ్యాటరీల చోరీ

### ఫిర్యాదు చేసిన సిబ్బంది

పోచమ్మ మైదాన్, జూలై 03, (ప్రభాతవార్త)

గత ఎన్నికల నియమావళి కారణంగా బల్దియాలో టెండర్ల లేక పారిశుధ్య విభాగానికి సంబంధించిన స్వీప్ మిషన్లు, అలాగే చెత్త తరలించడానికి వాడే ఖరీదైన పలు వాహనాలు కొంతకాలంగా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ దీన స్థితిలో రోడ్డున ఉన్నాయి. ఇదే అదునుగా చూసుకుని కొందరు అగంతకులు వాహనాలకు సంబంధించిన సుమారు రూ. 25 వేల విలువ చేసే ఖరీదైన బ్యాటరీలను దొంగిలించారు. ఈ విషయాన్ని బుధవారం బల్దియా సిబ్బంది మట్టెవాడ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ టి.గోపికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. గతంలో కూడా హన్మకొండ బాల సముద్రంలోని బల్దియాకు చెందిన వాహనాల మరమ్మతు మెకానిక్ షెడ్లో సిసి కెమరాలు ఉండగానే ట్రాలీ డబ్బాతో పాటు టైర్లు కూడా చోరీకి గురయ్యాయి. ఈ విషయాలను కొంతమంది బల్దియా అధికారులు సిబ్బంది మధ్య



ప్రస్తావించగా ఇంటి దొంగను ఈశ్వరుడూన పట్టుకోలేడని ఒకవేళ పట్టుకున్నా జరిగేది ఏమిటో అందరికీ తెలుసునని సమాధానం ఇచ్చారు. ప్రజాధనాన్ని కోట్లల్లో వెచ్చించి నగరాభివృద్ధికి కొన్న వాహనాలు ఈ దుస్థితికి రావడం అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యమేనని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం బయటికి వచ్చే సరికి మిగతా వాహనాల బ్యాటరీలను గ్యారేజ్లో భద్రపరిచినట్టు సమాచారం.

## రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం

గార్ల, జులై3 (ప్రభాతవార్త):

రైతుభరోసా పథకంపై రైతుల అందించిన అభిప్రాయాలను రాష్ట్రప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని వర్తకసంఘ భవన్లో సొసైటీ అధ్యక్షులు వల్లమూడి దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాల సేకరణపై ప్రత్యేక జనరల్బాడీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాలు, సలహాలను తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా జూన్30 నుండి ఈనెల4 వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సమావేశాల ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని, రైతులు ఒక్కొక్కరు అందించిన సలహా, సూచనలను మినట్స్ రూపంలో పొందుపరిచి ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందని



సూచించారు. రైతుఅభిప్రాయాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు భట్టు నాగరాజు, మాజీఎంపిపి మాళోత్ వెంకట్లాల్, పిఏసిఎస్ ఉపాధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్నాయక్, సొసైటి డైరక్టర్లు, మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఏఈఓలు, రైతులు, తదితరులున్నారు.

## నేటి విద్యాసంస్థల బంద్ను జయప్రదం చేయండి

ప్రభాతవార్త- బాలసముద్రం:

నేటి జాతీయ స్థాయి విద్యా సంస్థల బంద్లో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు బంద్లో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం ఓంకార్భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున పాల్గొని మాట్లాడుతూ జూన్ 4న విడుదలైన నీట్ యూజీ 2024 ఫలితాలు తప్పుల తడకగా ఉన్నాయి. 67 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) ప్రకటించింది. దీనిలో 8మంది విద్యార్థులు ఒకే సెంటర్కు చెందిన వాళ్లు ఉండడం గమనార్హం. అదేవిధంగా పరీక్షల్లో కొంత మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్ పరీక్షలు ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు, అదేవిధంగా తప్పుడు సమాధానానికి ఒక నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. 720 పూర్తి మార్కులు సాధించిన విద్యార్థులు 68 మంది ఉన్నప్పుడు దాని తర్వాత వచ్చే ర్యాంకుల విద్యార్థులు వారి పూర్తి స్కోరు ఒక ప్రశ్నకు సమాధానం అసలే ఇవ్వకపోతే 716 మార్కులు సాధించి ఉండాలి. లేదా ఒక ప్రశ్నకు తప్పుడు సమాధానం ఇస్తే 715 మార్కులు వచ్చి ఉండాలి. కానీ తర్వాతి ర్యాంకులలో వచ్చిన విద్యార్థులు 719, 718 మార్కులు సాధించారని ఎన్టిఏ ప్రకటించిన ఫలితాల్లో



వెల్లడవుతుండటంటే మార్కులు ప్రకటలనో ఎన్టిఏ దొల్లాతనాన్ని తెలియజేస్తుందన్నారు. ఇప్పటికైనా నీట్ విద్యార్థులకు న్యాయం చేయడంతో పాటు విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. నేటి విద్యా సంస్థల బంద్కు జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ నాయకులు పోలబోయిన రాజు, శ్రీజిత్, దినేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూపి ఘటనలకు బిజెపి ప్రభుత్వానిదే బాధ్యత

### -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

ప్రభాతవార్త/ప్రతినిధి-హన్మకొండ:

ఉత్తరప్రదేశ్లో రాష్ట్రంలో హత్రాస్జిల్లాలో జరిగే ఘటనకు ఆ రాష్ట్ర బిజెపి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగే జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి హిందుత్వం పేరుతో ప్రజలపై మూడ నమ్మకాలను పెంచి పోషిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ప్రజలను శాస్త్రీయ ఆలోచనల వైపు నడవకుండా దేవుళ్ళు, బాబాలు అంటూ ప్రజల మెదళ్లను కలుషితం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలోనే ఇలాంటి సంస్కృతి రోజు రోజుకు ఎరిగి పోతున్నదని అందులో భాగంగానే యూపీలో భోలే బాబా పేరుతో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో తొక్కిసలాట ఘటన అన్నారు. అక్కడి భక్తులకు సరైన ఏర్పాట్లు చేసి జాగ్రత్తలు తీసుకోవడంలో కూడా యూపీ బిజెపి రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ఈ ఘటన విషయంలో వైఫల్యాన్ని అంగీకరించి హోమ్ మంత్రి రాజీనామా చేయాలని, భోలే బాబాకి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. యూపీ తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకి రూ.50లక్షల ఎక్స్గ్రేసియా ప్రకటించాలని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని అన్నారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి, బాషబోయిన సంతోష్, ఉట్కూరి ప్రవీణ్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్,జూలై3,(ప్రభాతవార్త



రూరల్ స్టేషన్ పరిధిలోని బుధవారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని బొడగుట్టతండాలోని గుడుంబా స్థావరాలపై పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. 20లీటర్ల గుడుంబాను సిజ్ చేసి 800లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అనంతరం నాటు సారా, నల్లబెల్లం, గంజాయి నిర్మూలనకై అవగాహన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ దాడుల్లో రూరల్ సిఐ సర్వయ్య, ఎస్పై దీపిక, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కాటారం, జూలై 3, (ప్రభాతవార్త


కాటారం మండలకేంద్రంలోని గారెపల్లికి చెందిన దిండు రవి(42) అనే వ్యక్తి బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గారెపల్లి గ్రామ సమీప అటవీప్రాంతంలోకి వెళ్లి తాడు సహాయంతో చెట్టుకు ఉరివేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. కాగా రవి ఆత్మహత్యకు సంబంధించిన కారణాలు తెలియరాలేదు. మృతుడు రవికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.



## విద్యాసంస్థల బంధును విజయవంతం చేయండి

గార్ల, జులై3 (ప్రభాతవార్త):

నీట్పరీక్షల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని,ఎన్టిఏను రద్దుచేయాలని, విద్యారంగసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు నేడు దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంధు పిలుపును జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్ కోరారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నా కేంద్రప్రభుత్వం ఇప్పటికి స్పందించ చకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగసమస్యలను పరిష్కరించాలని, ప్రవేటు విద్యాసంస్థల ఫీజు దోపిడిలను అరికట్టాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బంధుకు ప్రవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు.



## దొడ్డికొమరయ్య వర్ధంతి సదస్సును జయప్రదం చేయండి

గార్ల, జులై3 (ప్రభాతవార్త):

తెలంగాణ సాయుధ రైతాంగపోరాట తొలిఅమర వీరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఈనెల4న ఖమ్మంలో నిర్వహించే వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలని న్యూడెమక్రసి నాయకులు గౌనిభద్రయ్య పిలుపునిచ్చారు. వర్ధంతి సదస్సు సందర్భంగా బుధవారం మద్దివంచ గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో సదస్సు పోష్టర్ను ఆవిష్కరించారు. ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, సానుభూతిపరులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈసందర్భంగా ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్ కుపిని బాబురావు, గౌని మల్లేషం, శ్రీరాములు, రాజు, ఐలయ్య, బోల్షా, శ్రీను, ఎం.బాబురావు, తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**-విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి...**

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**-వల్లెంకుంట పాఠశాలలో రూ.12 లక్షలతో అదనపు తరగతి గదులు ప్రారంభం**



*మల్హర్‌రావు, జూలై 3, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో డిగ్రీ, పీజ్, బిఈడి, టిటిసి చదివిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులున్నారని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మల్హర్‌రావు మండలం వల్లెంకుంట గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 12 లక్షల రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన జరిగేందుకు ప్రభుత్వం పాఠశాలల మరమ్మతుల కార్యాక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 8 మంది ఉపాధ్యాయులున్నారని 36 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదుకు చేపట్టిన చర్యలను ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో 48 మంది విద్యార్థులున్నారని మధ్యాహ్న భోజన పథకానికి గ్యాస్ మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఫోటోలు దిగి బాగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరగా స్పందించిన మంత్రి అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారంగా 317 రాష్ట్రపతి ఉత్తర్వులు తయారు చేశారని అన్నారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించిన ప్రభుత్వం సవరణ చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సవరణకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయ వాదులను సంప్రదించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కమిటి ఏర్పాటు చేసిందని రాష్ట్రపతి ఉత్తర్వులు సవరించడానికి రాష్ట్ర ప్రభు త్వానికి అవకాశం లేదని, న్యాయ నిపుణులు సలహాలతో కమిటీ చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జడ్పి సీఈవో విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, పంచాయ తీరాజ్ ఈఈ దిలీప్, మండల ప్రత్యేక అధికారి అవినాష్, ప్రదానోపాధ్యాయుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధిహామీ పథకంలోత 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**



*మహబూబాబాద్,జూలై3,ప్రభాతవార్త*

బాలకార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. బుధవారం ఎస్పి కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ చిన్నారుల మోహంలో చిరునవ్వులు చిందించేలా చేద్దామని నిస్సహాయత లేని చిరునవ్వులే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి సబ్‌డివిజన్ పరిధిలో ఒక ఎస్సై, నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమించడం జరిగిందన్నారు. పోలీసులు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా రెండు ప్రత్యేక బృందాలు ఈ నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్‌లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎక్కడైనా బాలకార్మికులను గుర్తిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. అనంతరం ఎస్పి ఆదేశాలతో డిఎస్పి గంద్రాతి మోహన్ ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ బృందాలతో సమీక్ష నిర్వహించి జిల్లాలో పలు హాట్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. కిరాణషాపుల్లో, మెకానిక్‌షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్‌లలో, రోడ్డుపై బిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులకు పనిచేస్తున్నట్లైతే అలాంటి వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించాలన్నారు. ఈ సమావేశంలో చైల్డ్‌వేల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి, డిడబ్ల్యూవో వరలక్ష్మి, సిడబ్లూసి మెంబర్ డేవిడ్, డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, లేబర్ కమిషనర్ జగదీష్, లేబర్ ఆఫీసర్ రమేష్, డిఈవో రామారావు, బాలరక్షా భవన్ కోర్డినేటర్ లక్ష్మి, డిసిపివో వీరన్న, నరేష్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, కళ్యాణి, వసుంధర, ప్రభు, అనిల్, సిసిఎస్ సిఐ చంద్రమౌళి, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, సిసిఎస్ ఎస్సై ఉమ, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషిచేయండి

**సమస్యలు వివరించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు**

*వెంకటాపురం(నూగూరు),జూలై03,ప్రభాతవార్త:*



ఏజెన్సీ మండలాలు అయిన వెంకటాపురం,వాజేడులో నెలకోని ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ టిఎస్ దివకరాకి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మండల కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా కలెక్టర్ దృష్టికి ముఖ్యంగా ముత్తారం, మంగవాయి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు లేక విద్యార్డులు అవస్దలు ఎదు ర్కోంటున్నారు అని అలాగే మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళశాలకి మౌళికసదుపాయాలు,పాలెం ప్రాజెక్ట్ కాలువ సమస్యలు, రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం,వైద్యశాలలో సిబ్బంది కోరత, ధరణిలో సమస్యలు వంటి పలు అంశాలు అయన దృష్టికి తీసుకువెళ్ళారు వీటి పరిష్కరానికి కృషిచేయలని వినతిపత్రంలో కోరారు.దీనిపై సాను కూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కరానికి కృషిచేస్తా అన్నారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్రావుతోపాటు కాంగ్రెస్ నాయకులు చిడెం మొహన్‌రావు,సయ్యద్ హుస్సేన్,చిడెం శివ,రమేష్,గార్లపాటి రవి,మన్యం సునీల్,పిలారిశెట్టి మురళి తదితరులు పాల్గోన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి...

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

భారత సుప్రీం కోర్టులో పెండింగ్‌లో వున్న కేసులను సామరస్య పరిష్కారానికి మరియు సత్వర న్యాయం అందించుటకు 29, జులై 2024 నుండి 3 ఆగష్టు 2024 వరక ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టు నిర్ణయించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు తెలిపారు. జిల్లా వాస్తవ్యులు ఎవరైనా సుప్రీం కోర్టులో కేసులు ఎదుర్కొంటున్నట్లయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శిని గాని, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్యకార్యాదర్శి, హైదరాబాద్ వారిని నేటి నుండి సంప్రదించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. సుప్రీంకోర్టులో కేసులు ఎదుర్కొంటున్న కక్షిదారులు మరిన్ని వివరాలకోసం 040-23446723 నెంబర్‌లో సంప్రదించాలని జడ్జి సూచించారు.

# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు చెందాలి

**మొదటి పేజి తరువాయి**

కార్యాలయంలో ఏర్పాటు చేసిన జడ్పిటిసి, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యుల పదవీకాలం ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి, ఎంపిటిసి కో ఆప్షన్ సభ్యులను ఆయన మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదు సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగుతూ మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారని అభినందించారు. అర్హులకే మొట్టమొదటగా సంక్షేమ పథకాలు అందించాలని సంక్షేమ పథకాలు అమలులో జిల్లా యంత్రాంగం నూటికి నూరు శాతం





అర్హతను ప్రామాణికంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిగే విధంగా మనందరం కృషి చేయాలని ఆదేశాలు ఇచ్చామని, అది కొద్ది రోజుల్లో ఇళ్లు లేని నిరుపేదలకు స్థలమున్నవారికి జిల్లా యంత్రాంగం తరుపున ఇళ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. నిజమైన పేదలకు సంక్షేమ పథకాలు అందజేసినప్పుడే మార్పు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సంక్షేమాన్ని మనందరం ముందుండి నడిపించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సభ్యులందరికి అభినందనలు తెలియజేశారు. మండల పరిధిలోని 2,600 మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు రెండవ దశ ఏకరూపదుస్తులను ఆయన పంపిణీ చేశారు.



అంతకుముందు మంత్రి 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు, జాతీయ రహదారి నుండి కుదురుపల్లి వరకు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి, 40 లక్షల రూపాయలతో శివాజీ చౌక్ నుండి హనుమాన్ గుడి వరకు నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులక శంకుస్థాపన, అలాగే 3.50 లక్షలతో నిర్మించిన శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు సమీకృత మండల కార్యాలయాల సముదాయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిఆర్డిఓ నరేష్ జడ్పి సీఈవో విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ రాణిబాయి, మాజీ జడ్పిటిసి అనిత, మాజీ కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

*నర్సంపేట, జూలై 3, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం సిటిజన్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించారు.వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, ఉపాధ్యక్షులు రాంరెడ్డి, కోశాధికారి ముఖర్జీ, సహాయ కార్యదర్శి మల్లిఖార్జున్, పర్యవేక్షణలో నర్సంపేట మండల కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ముఖ్య సలహాదారులుగా ఎర్ర జగన్మోహన్ రెడ్డి, నాడం సాంబయ్య, గండి నర్సయ్య గౌడ్, అధ్యక్షులుగా నల్ల శివశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పుల్లూరి స్వామి గౌడ్, సోనబోయిన సారంగపాణి, కందికొండ రాజహంస, చుక్క రాజేందర్ గౌడ్, ప్రదాన కార్యదర్శిగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా గూడెపు భిక్షపతి, వేముల వేణు గౌడ్, దార రాజేందర్, నిమ్మల శ్రీనివాస్, కోశాధికారిగా కందుల స్వామి గౌడ్, కమిటీ సభ్యులుగా పరికి ప్రశాంత్, ఒరుగంటి మహేష్, ఉరుసుల శేఖర్, వజ్జ రాజేష్, కుంట విజేందర్, నల్లబెల్లి రజిత, మీడియా ఇన్చార్జిగా దండుగుల ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులు నల్ల శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేగ ప్రాంతంలో కబడ్డీ క్రీడలను అభివృద్ధి పరచడానికి తన వంతు కృషి చేస్తానని, తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో కబడ్డీ క్రీడ అభివృద్ధికి ఎన్నో సంవత్సరాల నుండి సహకారాలు అందించి క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నామని,భవిష్యత్తులో కూడా కబడ్డీ క్రీడా మరింత అభివృద్ధి పరచడానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయు సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి రవీందర్ గౌడ్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ బానోతు దేవిలాల్, చెన్నబోయిన రామదాస్, కబడ్డీ కోచ్ యాట రవికుమార్, నర్సంపేట మండల వివిధ గ్రామాలలోని సీనియర్ కబడ్డీ పాల్గొన్నారు.

## నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలలో బస్సు సౌకర్యం కల్పించాలి

*నర్సంపేట, జూలై 3, ప్రభాతవార్త*



నర్సంపేట డివిజన్లో ఉన్నటువంటి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించా లని నర్సంపేట బస్ డిపో మేనేజర్‌కి ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ డివిజన్‌లోని పలు గ్రామాలకు పల్లె వెలుగు బస్సు బంద్ చేయడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కాలేజీలకు వెళ్లే విద్యార్థులు బస్సు లేక చదువుకు దూరం అవుతున్నారని అన్నారు.నల్లబెల్లి మండలంలో ముంచింపుల, రంగాపురం, నందిగామ, రైలకుంట, ధర్మరపల్లి, లెంకపల్లి, బుచ్చిరెడ్డి పల్లె, అలాగే చెన్నరావుపేట మండలంలో సూర్యాపేట తండా, గొల్లభామ తండా, గొల్లపల్లి శంకర తండా, జల్లి తండాలకు అలాగే నెక్కొండ మండలంలో సూరిపెల్లి, ,చిన్నకోల్పోలు, పంతులు తండా, లింగగిరి, శివారు తండా, లేక కాలి నడకన వస్తు పాఠశాలలకు కాలేజీలకు వెళ్తున్నారని అన్నారు.వెంటనే నర్సంపేట డిపో మేనేజర్ స్పందించి నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలలో బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి మార్త నాగరాజు, కల్లపెల్లి రాకేష్, సాంబారి అజయ్, కె.అజిత్, విజయ్, గౌతమ్, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ తయారీలో సిద్దార్థ విద్యార్థినికి జిల్లా ప్రధమ బహుమతి

*చెన్నారావుపేట, జూలై 3,ప్రభాతవార్త*

స్థానిక సిద్దార్థ గురుకులం విద్యార్థిని మరోసారి జిల్లాలో ప్రతిభ చాటుకుంది.ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్(ఎన్జీసి) మరియు వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎనిమిది, తొమ్మిది తరగతి విద్యార్థులకు మంగళవారం వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోస్టర్ తయారీ పోటీలో పాఠశాల విద్యార్థిని ముదరుకోల శ్రీనిధి ప్రధమ స్థానం సంపాదించింది.ఈ సందర్భంగా విద్యార్థి శ్రీనిధి గైడ్ టీచర్ గణేష్‌లను విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ ప్రశంసా పత్రం మెమెంటోతో సత్కరించి అభినందించారని హెచ్‌ఎం కరుణాకర్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు పాఠశాల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్లాస్టిక్ సంచుల వాడకం మానవాళి మనుగడకు పెను ప్రమాదం

*నర్సంపేట,జూలై 3,ప్రభాతవార్త*



ప్లాస్టిక్ సంచుల వాడకం మానవాళి మనుగడకు పెను ప్రమాదం అని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు సమాజ సేవకుడు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు.బుధవారం నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సోసల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వాడక నిషేద దినోత్సవం జులై 3 సందర్భంగా బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మానవాళి మనుగడకు పెను ప్రమాదం అని హెచ్చరించారు.ప్లాస్టిక్‌తో పెను ప్రమాదం అని వస్త్రంతో తయారైన సంచుల వాడకాన్ని ప్రోత్సహించాలని కోరారు.ఒక లెక్క ప్రకారం ఒక ప్లాస్టిక్ బ్యాగును మనం 25 నిమిషాల కంటే ఎక్కువసేపు వాడం.వాడిన తర్వాత పడేస్తాం.అది చెత్తలో చెరుతుంది.కుళ్లిపోయి మట్టిలో కలిసిపోయేందుకు 100 నుండి 500 సంవత్సరాలు పడుతుందని చెబుతున్నారు.సముద్రంలో తేలే చెత్తలో 80శాతం ప్లాస్టికే.ప్లాస్టిక్ సంచుల వాడకం ఆపి వస్త్రం సంచుల వాడకాన్ని పెంచాలని ప్రచారంలో భాగంగా ప్రతి సంవత్సరం జులై 3తేదీన అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వాడక నిషేద దినోత్సవం జరుపుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు కాంతారావు, పిఈటి స్వామి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

## పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

*చెన్నరావుపేట, జూలై 3, ప్రభాతవార్త*



జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే.వెంకటరమణ బుధవారం జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.సంగెం మండలంలోని గవిచర్ల ఆరోగ్య ఉపకేంద్రం అలాగే అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోపనపల్లి పెద్ద కొరుపోలు ఆరోగ్య ఉప కేంద్రాలను నెక్కొండ, చెన్నారావుపేటలలో విస్తృతంగా పర్యటించి రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు.ఆరోగ్యశాఖ ప్రజలకు అందించవలసిన సేవల గురించి తెలుపుతూ వర్షాకాలంలో సాధారణంగా అంటివ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా రక్త విరోచనాలు నీళ్ల విరోచనాలు హెపటైటిస్ బి మొదలగు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నది కాబట్టి ఇంటింటి సర్వే చేసి జరగస్తులను ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలని కోరారు.ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తమ విధులను సమయ భావన పాటించకుంటే వారి పైన తగు చర్యలు ఉంటాయని వారిపై అధికారుల సమక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ సరోజ, డాక్టర్ రహేలా తన్వీర్, డాక్టర్ సుమన్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు యాకస్వామి, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంజీవని బాల సదనాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

*నర్సంపేట, జూలై 3, ప్రభాతవార్త*



నర్సంపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంజీవని బాలసదనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద బుదవారం ఆకస్మికంగా సందర్శించారు. సంజీవని బాలసదనంలో కలియతిరుగుతూ వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనాధ పిల్లలతో కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల సదనంలో బాలబాలికలకు వేరు వేరు భవనాలు ఉన్నందున వెంటనే ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిని పిల్లలకు తాము ఉన్నామంటూ హక్కున చేర్చుకొని అండగా నిలబడుతున్నాయని, బాలసదనం ఆశ్రమం ఆడపిల్లలకు రక్షణతో పాటు నాణ్యమైన విద్యాభ్యాసాన్ని అందిస్తూ తల్లిదండ్రుల కంటే ఎక్కువ స్థాయిలో పిల్లలకు ప్రేమను పంచుతూ అనాథ చిన్నారులకు అండగా నిలబడడమే కాక వారి జీవితానికి భరోసా కల్పిస్తున్నాయని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో కృష్ణవేణి, నర్సంపేట తహసీల్దార్ రాజేష్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, బాల సదనం, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాల నుండి యువతను కాపాడాలి

### -కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సైకి వినతి

*చెన్నారావుపేట, జూలై 3, ప్రభాతవార్త*




చెడు వ్యసనాల నుండి యువతను కాపాడాలంటూ మండలంలోని ఉప్పరపల్లి కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సై గూడ అరుణ్‌కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో యువత మద్యానికి గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారని నిండా 18 ఏళ్లు లేని పిల్లలు కూడా ఈ విష కోరలలో చిక్కుకున్నారని ప్రభుత్వ బడులలో,చెరువు కట్టలపై,హాస్టల్ ప్రాంగణంలో ఇలా ఎక్కడపడితే అక్కడ తాగి సీసాలు విచ్చలవిడిగా పగలగొడుతున్నారని కావున తమరు గ్రామాలలో పెట్రోలింగ్ చేయాలని,అవగాహన కార్యక్రమాన్ని గ్రామంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎస్సై గూడ అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో పెట్రోలింగ్ చేస్తామని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం అసంఘా కార్యక్రమాలు చేపట్టే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి భాష మియా, కార్యదర్శి పరికి మధుకర్, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, సహకార్యదర్శి కుక్కల సతీష్, కోశాధికారి హనుమండ్ల రాజేందర్, కత్తి రవి, కుక్కల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలందించిన వారిని మరువరు

*దుగ్గొండి, జూలై 3, ప్రభాతవార్త*

ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని మరిచిపోరని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమం జరిగింది. ముందుగా ప్రజాప్రతినిధులను మెమోంటోలతో శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. పదవులు ఉన్నా, లేకున్నా.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు. ఐదేండ్ల పదవి కాలంలో గ్రామాల, మండల అభివృద్ధిలో భాగస్వాములం కావడం జీవితంలో నాకు ఎల్లప్పుడు మరిచిపోలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డాక్టర్ అరుందతి వైస్ ఎంపిపి పల్నాటి జైపాల్‌రెడ్డి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, పిఆర్‌ఏ వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు పిండి కుమారస్వామి, మాముసూరి సుమన్, బండి జగన్నాథం, మోర్తాల రాజు, మమత మోహన్, కొంగ అరుణ-రవి, ఊరటి మైపాల్‌రెడ్డి, సూపరిండెంట్ రవికుమార్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, వీరన్ననాయక్, ఎన్‌ఆర్ఐ రాజ్‌కుమార్, ఓడేటి తిరుపతిరెడ్డి, ఏపీవో శ్రీనివాస్, ఇట్టెబోయిన స్వామి, టీఏలు సమ్మయ్య, రాజు, భద్రునాయక్, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, వినోద్‌కుమార్, పాల్గొన్నారు.

# శరతులు లేకుండా రైతులందరికి భరోసా కల్పించాలి

## -చెన్నారావుపేట సొసైటీలో రైతుల అభిప్రాయం

*చెన్నారావుపేట, జులై 3, ప్రభాతవార్త*



ఎలాంటి శరతులు లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులందరికి రైతు భరోసా పథకాన్ని వర్తింప చేయాలని పలువురు రైతులు అభిప్రాయాలను వెల్లడించారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అత్యవసర సమావేశం బుదవారం సొసైటి డైరెక్టర్ జంగిలి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రైతు బరోసా పథకం అమలుపై చేపట్టిన రైతుల ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ఈ సమావేశంలో వచ్చినటువంటి రైతు సభ్యులంతా ముఖ్తకంఠంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. కౌలు రైతు అనేది కాకుండా పంటలు సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలన్నారు. అంతేగాక రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఐటి చెల్లించిన వారికి సైతం ఇవ్వాలన్నారు. అలాగే ఐదు ఎకరాలు కాకుండా ప్రభుత్వం పది ఎకురాల రైతులందరికి ఈ పథకాన్ని ఇవ్వాలన్నారు. కాగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీవో సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతు సభ్యులందరు చెప్పిన అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నందున రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. త్వరలోనే రెండు లక్షల పంట రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు బషీర్, గోపి, రాజు, సొసైటి సీఈవో చిట్టె రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మోరక్షతి రక్షతహా

*నల్లబెల్లి, జులై 3, ప్రభాతవార్త*



ప్రతి మనిషి దైవ చింతనతో పాటు తన కర్తవ్యంగా ధర్మాన్ని రక్షిస్తే ధర్మోరక్షతి రక్షతహలా సమాజం ముందుకు పోతుందని ప్రఖ్యాత యాదాద్రి దేవస్థాన విశ్రాంత అర్చకులు కారంపూడి నర్సింహచార్యులు పేర్కొన్నారు. బుదవారం మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ముందుగా దేవాలయ ధర్మకర్త తాటిపెల్లి రవీందర్‌గుప్తా, స్థానిక అర్చకులు శ్రీనివాసశర్మ, సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్త, అర్చకులు కొండా కృష్ణస్వామితో పాటు స్థానిక అర్చకుడు పెండోట మురళీమోహనచారి పూర్ణకుంబంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సింహాచార్యులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మానవ సేవే మాధవ సేవలా ఎదుటి వారి పట్ల మర్యాదపూర్వక వాతావరణాన్ని పెంచుకొని శాంతంగా దైవధ్యానంలో కాసంత సమయాన్ని కేటాయించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం భక్తులకు ఆశీర్వాదంతో పాటు ఫలవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గంద్యె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పురం బద్రీనాద్ దంపతులు, రామిని సంతోష్, మురికి రవీందర్, నాగరాజు, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసిలకు ఘన సన్మానం

*నర్సంపేట, జులై 3, ప్రభాతవార్త*

పదవీకాలం పూర్తయిన మండల పరిషత్ ప్రజాప్రతినిధులకు బుదవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఘనంగా వీడ్కోల సన్మానం జరిపారు. జడ్పిటిసి, ఎంపిపిలతో పాటు, ఎంపిటిసిల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపివో సునిల్, ఎంపిపి మోతె కళావతి, జడ్పిటిసి కోమాండ్ల జయ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో ఉన్న ప్రతినిధికే గుర్తింపు ఉంటుంది

## -మండల పరిషత్ పాలక మండలి ఆత్మీయ వీడ్కోలు

*నల్లబెల్లి, జులై 3, ప్రభాతవార్త*



ప్రజలచే ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధి తన పదవి సమయంలో ప్రజా సేవలో నిమగ్నమై ఉంటేనే అతని పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని చీఫ్ ప్లానింగ్ అధికారి, మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలోని మండల ప్రదేశిక సభ్యుల ఐదు సంవత్సరాల కాలపరిమితి పూర్తయిన సందర్భంగా వారికి వీడ్కోల సమావేశాన్ని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్యేకాధికారి గోవిందరాజన్ మాట్లాడుతూ అటు అధికారులతో ఇటు ప్రజలతో తస్సంబంధాలను మెరుగుపర్చుకొని వీలైనంత సేవలు అందించిన ప్రజాప్రతినిధి సమాజంలో చిరస్థాయిగా



నిలిచిపోతారన్నారు.

**-సహకరించిన మండల ప్రజలకు కృతజ్ఞతలు: ఎంపిపి....**

ఐదు సంవత్సరాల తమ పదవి కాలంలో అన్ని విధాలుగా సహకరించిన మండల ప్రజలకు, అధికారులకు ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పాలకమండలి పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. తమ పదవి ఐదు సంవత్సరాల కాలంలో కరోనా మహమ్మారి కష్టకాలం రెండున్నర సంవత్సరాలు ఇబ్బంది పెట్టిందని ఇలాంటి ప్రాణాంతకమైన ఇబ్బందిలో సైతం ప్రజా సేవ చేయడమే తమ భాగ్యంగా సేవలందించామని మాతో పాటు అన్ని శాఖల అధికారులు వెన్నంటి ఉండి సహాయ సహకారాలు అందించారని ఆమె గుర్తు చేశారు. ఎన్నికల్లో ఏ పార్టీ నుండి గెలిచిన ఎంపిటిసి అయినా పాలక మండలిలో మాత్రం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేశామని ఆమె తెలిపారు. తమకున్న సమయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహాయ సహకారాలతో మండలాన్ని అభివృద్ధి పరుచడంలో భాగస్వాములమయ్యామని ఆమె పేర్కొన్నారు. తమ పదవి కాలంలో అధికారులతో, ప్రజలతో మమేకమై సేవలు అందించి శాంతియుత వాతావరణంలో పాలన కొనసాగించామే తప్పా ఎలాంటి గొడవలకు, ఎలాంటి విభేదాలకు తావు లేకుండా ఉన్నామన్నారు. అనంతరం వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ఆయా గ్రామాల ఎంపిటిసిలు తమ ఐదు సంవత్సరాల పదవీకాల సమస్యలు, పరిష్కారాలు, అభివృద్ధికి సంబందించిన పనులను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా ఒకరికొకరు సంతోషం వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యాంతమైపోయారు. అనంతరం పాలక మండలి సభ్యులకు కార్యాలయం తరుపున జ్ఞాపికను అందించడంతో పాటు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నర్సింహమూర్తి, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వ్యవసాయ అధికారి ఆర్ పరమేష్, వివిధ శాఖల అధికారులు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**-ఎంపిపి దంపతులను అభినందించిన అధికారులు....**

స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సుమారు రూపాయలు లక్ష 20వేల విలువ చేసే ఫర్నిచర్‌ను గత మూడు సంవత్సరాల క్రితం ఎంపిపి దంపతులు ఊడ్గుల సునితగౌడ్‌లు బహూకరించడంతో ఆ విషయాన్ని గుర్తు చేసుకొని కార్యాలయ అధికారులు ఎంపిపి దంపతులను అభినందించారు.

# యదేచ్ఛగా దగా...

## -రేషన్ దందాలో కొత్త దోపిడి
## -నూకలుగా మార్చి విక్రయం
## -రేషన్ బియ్యం విక్రయానికి ఏజెంట్ల వ్యవస్థ
## -రీసైక్లింగ్ లేదంటే ఇతర ప్రాంతాలకు సరఫరా
## -పట్టించుకోని అధికారులు

*పరకాల-ప్రభాతవార్త:*

పరకాల డివిజన్‌లో రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతోంది. బియ్యం మాఫియా నయా స్టైల్‌కు తెర లేపారు. రేషన్ బియ్యం దందా కొత్తకోనాల్లో వెలుగు చూస్తోంది. ఎన్నాళ్లు లబ్దిదారుల నుంచి రేషన్ దుకాణాల నుంచి సేకరించిన వ్యాపారులు బియ్యం రూపంలో విక్రయించేవారు. టయానికి తరలించడం తలకు మించిన భారంగా వ్యాపారులకు మారింది. రవాణా సమయంలో పోలీసులు పట్టుకోవడంతో రూ. లక్షల ఒర్చుకుపోయేవి. ఈ ఇబ్బందులను అధిగమించడానికి నూకలుగా మార్చి విక్రయిస్తూ యదేచ్ఛగా అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. అక్రమ వ్యాపారానికి అడ్డు కట్టవేయాల్సిన అధికారులే వారికి కొత్తరకం ఆలోచనలు పుట్టిస్తుండడం పట్ల అనేక అనుమానలు వ్యక్తమవుతున్నాయి.

**జోరుగా రేషన్ బియ్యం దందా...**

ప్రభుత్వం దొడ్డు బియ్యం సరఫరా చేయడంతో లబ్దిదారులు ఈ బియ్యాన్ని తినడానికి ఇష్టపడడం లేదు. అత్యధిక ప్రజలు సన్నారకాలను తినడానికి ఇష్టపడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన బియ్యాన్ని వ్యాపారులకు రూ. 10కిలో చొప్పున విక్రయిస్తున్నారు. వీధి వ్యాపారులు ఇంటింటికి తిరగి ఈ బియ్యాన్ని సేకరించి వ్యాపారాన్ని శాసిస్తున్న బడ వ్యాపారులకు అప్పగిస్తున్నారు. ఇంటింటికి తిరిగి సేకరించే వీధి వ్యాపారులు ఇటీవల నేరుగా రేషన్ దుకాణాలలో కొనుగోలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు డీలర్లు లబ్దిదారుల నుంచి నేరుగా కొనుగోలు చేసి వీధి వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరాధనలు వ్యక్తమవుతున్నాయి. ఇలా సేకరించిన తర్వాత బియ్యం మాఫియాగా ముద్ర పడ్డ పలువురు రైస్ మిల్లర్లు వారికి అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో నిలువ చేసి పమయం దొరికినప్పుడల్లా పక్కన మహారాష్ట్రకు లారీలలో తరలిస్తున్నారు. కొందరు మిల్లర్లు బిఆర్‌ని కొని నేరుగా లారీలకు వేబిల్లు అప్పగించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు తరలిస్తూ రీసైకిలింగ్‌కు పాల్పడుతున్నారు. ఇతంతా నిత్యం జరిగే రేషన్ బియ్యం దందా. ఈ దందాలోకి కొతమంది ప్రజాప్రతినిధులు ప్రవేశం చేయడంతో చిరు వ్యాపారులకు భారీ స్థాయిలో బియ్యం సేకరణ చేయడం, ఆపై వే బిల్లులతో తరలించడం సాధ్యం కాకపోవడంతో కొత్తకోణాన్ని వెతుకుతున్నారు. దీనికోసం పోలీసులు రెవెన్యూ అధికారులతో ఇబ్బందులు లేకుండా బియ్యాన్ని నూకలుగా చేసి విక్రయిస్తున్నారు. వారి వ్యాపారం మూడు బియ్యం బస్తాలు ఆరు సంచులుగా అభివృద్ధి చెందుతోంది. మద్యం తయారీలో నూకలును వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. రేషన్ బియ్యం దందాలో ఉన్న కొంతమంది మినహా మిగతా వ్యాపారులు నూకల వ్యాపారాన్ని ఎంచుకున్నట్లు సమాచారం. రైస్ మిల్లరున బియ్యాన్ని నూకలుగా మార్చుతున్నారు అన్న విషయం సంబంధిత అధికారులకు తెలిసిన చర్యలు తీసుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

**రేషన్ బియ్యం విక్రయానికి ప్రత్యేకంగా ఏజెంట్ల వ్యవస్థ...**

లబ్దిదారులు రేషన్ డీలర్ల నుంచి బియ్యం విక్రయానికి రైస్ మిల్లర్లు ప్రత్యేకంగా ఏజెంట్లను నియమించుకొని సేకరిస్తున్నారు టూ వీలర్ వాహనాలు, ఆటోలను పల్లెల్లోకి పంపి రేషన్ బియ్యం సేకరించి తమకు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో నిల్వ ఉంచుతున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా బియ్యాన్ని రీసైకిలింగ్ చేయడం లేదంటే నూకలుగా మార్చి ఇతర ప్రాంతాలకు తరలించడం పరిపాటిగగా మారింది. ఇలా బియ్యం మాఫియా రెచ్చిపోతున్న సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టినట్లు వివరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ దందాకు పాల్పడే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.